**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



# మనవార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Telangana | సంపుటి: 1, సంచిక: 87 | volume: 1, Issue: 87 | ఆదివారం 26 అక్టోబర్ 2025 పేజీలు : 8 వెల : 3.00


## మహిళా శక్తి దిశగా మరో ముందడుగు

- సీతక్క చేతుల మీదుగా కొత్త నియామకాలు...
- మహిళా శిశు సంక్షేమ శాఖలో 181 కొత్త సూపర్వైజర్ల నియామకం...
- మంత్రి సీతక్క చేతుల మీదుగా నియామక పత్రాల అందజేత...
- అభ్యర్థులు అందరికీ నియామక పత్రాలు అందజేసిన మంత్రి సీతక్క...
- రాజేంద్రనగర్‌లో ఘనంగా జరిగిన సూపర్వైజర్ల నియామక పత్రాల కార్యక్రమం...

హైదరాబాద్ : రాజేంద్రనగర్‌లోని టీజీఐఆర్డీ ప్రాంగణంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో టీజీపీఎస్సీ ద్వారా ఎంపికైన 181 మంది గ్రేడ్ వన్ సూపర్వైజర్లకు నియామక పత్రాలను మంత్రి డా.



దనసరి అనసూయ సీతక్క స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి సీతక్క, మెన్ కార్పొరేషన్ చైర్పర్సన్ బండ్రు శోభారాణి తో కలిసి కొత్తగా నియమితులైన సూపర్వైజర్లను అభినందిస్తూ, "వేల మందితో పోటీ పడి మీరు సాధించిన ఈ కొలువులు మీ కష్టానికి ప్రతిఫలం. మీ నిరీక్షలు ఫలించాయి, మీ ఉద్యోగ కలలను రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం నెరవేర్చింది," అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ మహిళా శిశు సంక్షేమ శాఖకు తెలంగాణ ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. అంగన్వాడీ వ్యవస్థ మహిళా శక్తికి ప్రతీకగా నిలుస్తోందని ఆమె అన్నారు. "ఐసిడిఎస్ సేవలకు ఈ దేశంలో ఇందిరా గాంధీ గారు ప్రాణం పోశారు. మహిళలకు గౌరవం, చిన్నారులకు సంరక్షణ కలగాలని ఆమె ప్రారంభించిన అంగన్వాడీ సేవలు తెలంగాణ నేల నుంచే బీజం వేశాయి. 1970లో మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రయోగాత్మకంగా ప్రారంభించిన ఈ సేవలు దేశవ్యాప్తంగా విస్తరించాయి. అంగన్వాడీ హెల్పర్ నుంచి మహిళా శాఖ సెక్రటరీ వరకు ఈరోజు ఉన్న పదవులన్నీ ఇందిరా గాంధీ చలువే. ప్రతి మహిళ ఆమెకు రుణపడి ఉండాలి" అని సీతక్క పేర్కొన్నారు. కొత్తగా నియమితులైన సూపర్వైజర్లకు మార్గదర్శనం చేస్తూ సీతక్క, "మీ వృత్తి ధర్మం ప్రజల ఆశలు, అవసరాలకు తగినట్టుగా ఉండాలి. ఒక్కో సూపర్వైజర్ కింద 25 అంగన్వాడీ కేంద్రాల పర్యవేక్షణ బాధ్యత ఉంటుంది. ఎక్కడా చిన్న లోపం లేకుండా ఆ కేంద్రాలను పర్యవేక్షించాలి. పిల్లల భవిష్యత్తు మీ చేతుల్లో ఉంది," అని అన్నారు.

## తెలంగాణలో గన్ కల్చర్ కాదు..

- నేరాలను అణచివేసే కల్చర్ నడుస్తుంది...

హైదరాబాద్ : తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో



నేరాలను అణచివేసే విషయంలో రాజీ పడేది లేదని, నేరగాళ్లు తమ పద్ధతులు మార్చుకోవాలని లేదా రాష్ట్రం వదిలి పారిపోవాలని ప్రభుత్వం గట్టి హెచ్చరిక జారీ చేసింది. బీజేపీ పాలిత రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్, బీహార్ వంటి ప్రాంతాల్లో గన్ కల్చర్ (తుపాకీ సంస్కృతి) పెరిగిపోవడాన్ని, అలాగే గతంలో బీఆర్ఎస్ పాలనలో డ్రగ్స్ కల్చర్ పెంచి పోషించడాన్ని తాము చూశామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అయితే, తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో నేరాలకు చోటు లేదని స్పష్టం చేశారు. చైన్ స్నాచింగ్ చేసేవారైనా, సెల్ ఫోన్స్ స్నాచింగ్ చేసేవారైనా, డ్రగ్స్ సరఫరా చేసేవారైనా సరే... తమ అలవాటు మానుకోవాలి, లేదంటే రాష్ట్రం వదిలి పారిపోవాలని ప్రభుత్వం హెచ్చరించింది. "ఇక్కడ గన్ కల్చర్ కాదు... గన్ పడితే ఎవ్వడిదైనా గంటల్లో బెండు తీసే కల్చర్ మాత్రమే నడుస్తుంది. ఇదే రేవంత్ కల్చర్" అని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రాణాలు సైతం పణంగా పెట్టి నేరాలను నిర్మూలిస్తున్న తెలంగాణ పోలీసులకు సెల్యూట్ అంటూ ప్రశంసలు కురిపించారు. నేరాలను అరికట్టి రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలిపేందుకు పోలీసులు చేస్తున్న కృషిని కొనియాడారు.

## ఆధార్ లింక్ చేయకపోతే జీతాలు నిలిపివేత



తెలంగాణ రాష్ట్రంలోని కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల అక్టోబరు నెల జీతాల చెల్లింపుపై తెలంగాణ ప్రభుత్వం ఇవాళ (శనివారం) కీలక ఉత్తర్వులు విడుదల చేసింది. ఆధార్ వివరాలను లింక్ చేయని ఉద్యోగులకు జీతం చెల్లించరాదని ప్రభుత్వం కఠిన నిర్ణయం తీసుకుంది. పోర్టల్‌లో తమ ఆధార్ వివరాలను అప్‌డేట్ చేయకపోతే అక్టోబరు జీతం నిలిపివేయబడుతుందని ప్రభుత్వం హెచ్చరించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పష్టం చేసిన ఈ నిబంధన కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరికీ వర్తిస్తుంది. అక్టోబరు 25వ తేదీ అర్ధరాత్రి లోపు ఆధార్ అప్‌డేట్ చేయడం తప్పనిసరి అని ప్రభుత్వం తేల్చిచెప్పింది. ట్రెజరీ, వర్క్స్ అకౌంట్స్, పే అండ్ అకౌంట్స్, ప్రభుత్వ శాఖలు, యూనివర్సిటీలు, కార్పొరేషన్లు, సొసైటీలు సహా అన్ని విభాగాలు ఈ ఆదేశాలను తప్పక పాటించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఆధార్ లింక్ చేయని వారి అక్టోబరు జీతాలు నిలిపివేయాలని ఆదేశిస్తూ, ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా ఈ సర్క్యులర్‌పై సంతకం చేశారు. ఈ ఆదేశాలను ఉల్లంఘించే అధికారులపై తీవ్రంగా వ్యవహరిస్తామని తెలంగాణ ప్రభుత్వం హెచ్చరిక జారీ చేసింది.

## హైదరాబాద్‌లో కాల్పుల కలకలం



- ఆత్మరక్షణ కోసం దొంగలపై కాల్పులు జరిపిన డీసీపీ చైతన్య...

హైదరాబాద్ : తెలంగాణ రాజధాని హైదరాబాద్ నగరంలో శనివారం సాయంత్రం కాల్పుల కలకలం రేగింది. నగరంలోని చాదర్‌ఘాట్ ప్రాంతంలో ఇద్దరు సెల్ ఫోన్ దొంగలపై సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ సాయి చైతన్య స్వయంగా కాల్పులు జరిపారు. దొంగలు తనపై కత్తితో దాడికి ప్రయత్నించడంతో, ఆయన ఆత్మరక్షణ కోసం తన సర్వీస్ రివాల్వర్‌ను ఉపయోగించాల్సి వచ్చింది. వివరాల్లోకి వెళితే, డీసీపీ సాయి చైతన్య నగర పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సమావేశం ముగించుకుని తిరిగి తన కార్యాలయానికి వస్తుండగా ఈ ఘటన జరిగింది. చాదర్‌ఘాట్ విక్టరీ ప్లే గ్రౌండ్ సమీపంలో ఇద్దరు వ్యక్తులు ఒకరి నుంచి సెల్‌ఫోన్ లాక్కొని పారిపోవడాన్ని ఆయన గమనించారు. వెంటనే అప్రమత్తమైన డీసీపీ, తన గన్‌మెన్‌తో కలిసి వారిని పట్టుకునేందుకు వెంబడించారు. ఈ క్రమంలో దొంగల్లో ఒకరు డీసీపీపై కత్తితో దాడికి ప్రయత్నించారు. తోపులాటలో డీసీపీ కిందపడిపోగా, ఇద్దరు దొంగలు పారిపోయేందుకు ప్రయత్నించారు. దీంతో డీసీపీ తన సర్వీస్ రివాల్వర్‌తో వారిపై మూడు రౌండ్లు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఒక దొంగకు ఛాతీ, వెన్ను భాగంలో గాయాలయ్యాయి. గాయపడిన దొంగ పారిపోయే ప్రయత్నంలో విక్టోరియా భవనం పైనుంచి దూకడంతో తీవ్ర గాయాలై కదల్లేని స్థితిలో పోలీసులకు పట్టుబడ్డాడు. పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని చికిత్స కోసం బంజారాహిల్స్ ఆసుపత్రికి తరలించారు. మరో దొంగ అక్కడి నుంచి పరారయ్యాడు. స్వల్పంగా గాయపడిన డీసీపీ సాయి చైతన్యకు మలక్‌పేట ఆసుపత్రిలో చికిత్స అందించారు. విధి నిర్వహణలో డీసీపీ చూపిన చొరవ, ధైర్యాన్ని పోలీసు ఉన్నతాధికారులు అభినందించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పరారీలో ఉన్న నిందితుడి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

## నిజామాబాద్ నుంచి కవిత 'జాగృతి జనం బాట' ప్రారంభం

- రాజకీయ జీవితానికి శ్రీకారం చుట్టిన జిల్లాకే తొలి ప్రాధాన్యత...
- కార్యక్రమ ఉద్దేశ్యం, ప్రారంభ స్థలం ఎంపిక...
- ప్రజల నుంచి అద్భుత స్వాగతం...



నిజామాబాద్,: తెలంగాణ శాసనమండలి సభ్యురాలు కవిత కల్వకుంట్ల ప్రజల కష్టసుఖాలు తెలుసుకోవడం కోసం రూపొందించిన తన కార్యక్రమం "జాగృతి జనం బాట" ను నిజామాబాద్ జిల్లా నుంచే ఉత్సాహంగా ప్రారంభించింది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం కృషి చేయడమే. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల ప్రజలతో తన అనుబంధాన్ని మరింత పెంచుకునే దిశగా ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. నిజామాబాద్ జిల్లా ప్రజల ఆదరాభిమానాలు, వారి పట్ల తనకున్న గౌరవం కారణంగానే ఈ కార్యక్రమానికి తొలి ప్రాధాన్యత ఇక్కడి నుంచే ఇవ్వడం సరైనదిగా భావించినట్లు కవిత తెలిపింది. ఈ కార్యక్రమం ద్వారా క్షేత్ర స్థాయిలో ప్రజల మనోభావాలను తెలుసుకోవాలని ఆమె నిర్ణయించింది. నిజామాబాద్ జిల్లాతో తనకున్న ప్రత్యేక అనుబంధాన్ని ఈ సందర్భంగా కవిత స్పష్టంగా తెలియజేసింది. నిజామాబాద్ జిల్లా తనకు కేవలం మెట్టినిల్లు మాత్రమే కాదని, తన రాజకీయ జీవితానికి పునాది వేసిన ప్రాంతమని ఆమె ఉద్వేగంగా వెల్లడించింది. ఈ జిల్లా ప్రజలు చూపిన అభిమానం కారణంగానే ఎంపీగానూ, ఆ తర్వాత ఎమ్మెల్సీగానూ తనకు అవకాశం ఇచ్చి, ప్రజా సేవలో తన ప్రస్థానానికి శ్రీకారం చుట్టిన జిల్లా ఇదేనని ఆమె స్పష్టం చేసింది.

## అభివృద్ధి ఆధారంగానే ఓట్లు అడుగుతున్నాం : పొన్నం ప్రభాకర్



హైదరాబాద్ : తెలంగాణలో అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగానే తమ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "మేము చేస్తున్న అభివృద్ధిని చూపించే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ప్రజలను అడుగుతున్నాం" అని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలే తమ గెలుపుకు ప్రామాణికం అవుతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రానున్న ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించబోతోందని, ప్రజలు తమకు బ్రహ్మాండమైన మెజారిటీ ఇవ్వబోతున్నారని మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. అభివృద్ధి అజెండాతోనే తమ పార్టీ ఎన్నికల్లో పోటీ చేస్తోందని ఆయన వెల్లడించారు.

## రూ.2 లక్షలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ కోపరేటివ్ జిల్లా అధికారి




మంచిర్యాల : మంచిర్యాల జిల్లాలో ఏసీబీ (అవినీతి నిరోధక శాఖ) అధికారుల దాడులు అవినీతి అధికారుల గుండెల్లో వణుకు పుట్టిస్తున్నాయి. శనివారం మంచిర్యాల జిల్లా సహకార శాఖ అధికారి రాథోడ్ బిక్కు నాయక్ పట్టణంలోని తన నివాసం వద్ద రూ. 2 లక్షలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. ఏసీబీ ఆదిలాబాద్ ఏఎస్పీ మధు వెల్లడించిన వివరాల ప్రకారం, రాథోడ్ బిక్కు నాయక్ ఆసిఫాబాద్ సహకార జిల్లా ఇన్‌చార్జి అధికారిగా పని చేస్తున్న సమయంలో అక్కడ గత సంవత్సరం నవంబర్‌లో సస్పెండ్ అయిన ఒక ఉద్యోగికి సంబంధించి ఈ లంచం డిమాండ్ చేశారు. సదరు ఉద్యోగికి పెరిగిన వేతనాలు మంజూరు చేయడానికి, సస్పెన్షన్‌ను ఎత్తివేయడం కోసం బిక్కు నాయక్ మొత్తం రూ. 7 లక్షలను లంచంగా డిమాండ్ చేశారు. ఈ మొత్తం డీల్‌లో భాగంగా, మొదటి విడతగా రూ. 2 లక్షలు తీసుకుంటుండగా, ఏసీబీ అధికారులు శనివారం ఉదయం ఆయనను పట్టుకున్నారు. అనంతరం మంచిర్యాల జిల్లా నస్పూర్ సమీకృత కలెక్టరేట్ కార్యాలయం లోని జిల్లా సహకార అధికారి కార్యాలయంలో విచారణ చేపట్టారు. ప్రభుత్వ అధికారులు ఎవరైనా పనుల కోసం లంచం డిమాండ్ చేస్తే వెంటనే 1064 లేదా 9154388963 నంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని ఏసీబీ అధికారులు ప్రజలను కోరారు.

## జిల్లా ఇంఛార్జి కలెక్టర్ కు రాజన్న ప్రసాదం అందజేసిన ఈఓ....




**వేములవాడ అక్టోబర్ 25( మన వార్త ప్రతినిధి)** వేములవాడ జిల్లా ఇంఛార్జి కలెక్టర్ గా అదనపు భాధ్యతలు స్వీకరించిన గరీమా అగ్రవాల్ ను వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఈవో ఎల్.రమాదేవి ప్రసాదం అందజేసారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా ఇంచార్జి కలెక్టర్ ను ఈఓ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో సత్కరించారు.ఆలయ అర్చకులు వారికి వేద ఆశీర్వచనం అందజేశారు. అనంతరం రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనుల పురోగతిని ఈఓ జిల్లా ఇంఛార్జి కలెక్టర్ కు వివరించారు.

## సంచార జాతుల కళా ప్రదర్శనలు విజయవంతం చేయాలి : డాక్టర్ నరేష్ బాబు



**గజ్వేల్ అక్టోబర్ 25 మన వార్త ప్రతినిధి** సంచార జాతుల కళా ప్రదర్శనలు విజయవంతం చేయాలని సామాజిక సమరసత వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నరేష్ బాబు అన్నారు శనివారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో డాక్టర్ నరేష్ బాబు మాట్లాడుతూ విముక్త సంచార జాతుల అభివృద్ధి మండలి సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో సంస్కృతి విలువలను అందించే సంచార జాతుల కళా ప్రదర్శనలు గజ్వేల్ సరస్వతి శివ మందిర్ లో ఆదివారం ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్వహించే సంచార జాతుల కళా ప్రదర్శనలు విజయవంతం చేయాలని కోరారు, వివిధ వర్గాలకు ఆశ్రిత కులాలకు కుల చరిత్రలు చెప్పే జీవనం గడిపే విముక్త సంచార జాతులు, సంచార జాతుల కలలు సమాజ చైతన్యానికి ఉపయోగపడ్డాయని, వాటిని ముందు తరాల వారికి తెలిపే విధంగా ఒక గొప్ప కార్యక్రమం గజ్వేల్ లో నిర్వహించడం జరుగుతుందని గజ్వేల్ మరియు పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని విద్యార్థులు యువత అలాగే సీనియర్ సిటిజన్స్, కుటుంబ సమేతంగా హాజరై ఈ సంచార జాతుల కళా ప్రదర్శన తిలకించాలని కోరారు, సంచార జాతుల జీవన విధానంపై ఒక పుస్తకం పాఠకులకు అందించాలన్నదే మా ఆలోచన అని అన్నారు

## అమ్మకి భరోసా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**-హాజరైన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మనోహర్...**
**-గర్భిణి స్త్రీకి న్యూట్రిషన్ కిట్ అందజేసిన కలెక్టర్ డిఎంహెచ్ఓ...**
**-ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు చేసుకోవాలి...**
**-ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవం శ్రేయస్కరం...**
**-జిల్లా ఆసుపత్రిలో అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులో...**

**యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ / 25 / మన వార్త జిల్లా ప్రతినిధి** ప్రతి నెలలో ఏదో ఒక రోజు అమ్మకు భరోసా కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తూ , ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు సంబంధిత అధికారులకు కోరారు. శనివారం



రోజు యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని గుండ్లపల్లి కాలనీలో అమ్మకి భరోసా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్. మొదటి ప్రసవానికి సిద్ధంగా ఉన్న పూజిత భర్త భాషా గర్భిణీ స్త్రీ ని కలవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గర్భిణీ స్త్రీ ఐన పూజితతో ఆప్యాయంగా మాట్లాడి , ఆమె ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. సమయానికి భోజనం చేస్తున్నావా..? మందులు వేసుకుంటున్నావా..? అంటూ అడిగి తెలుసుకున్నారు. గర్భధారణ సమయంలో శ్రద్ధ తీసుకోవాలని , సమయానికి ఆహారం తీసుకుంటే పుట్టబోయే శిశువు ఆరోగ్యంగా ఉండతాడని తెలిపారు. వారి కుటుంబ పరిస్థితుల్ని అడిగి తెలుసు కున్నారు. ఈ సమయంలో మానసిక ఒత్తిడులు గురి కాకుండా ఉండాలని సూచించారు. పూజిత కు పోషకాహారాన్ని అందించేందుకు న్యూట్రిషన్ కిట్‌ను అందజేశారు. ఆమె తో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవం చేసుకోవడం ఎంతో శ్రేయస్కరమని , పూర్తి స్థాయిలో అవసరమైన సౌకర్యాలు ఉన్నాయని , ఎలాంటి ఖర్చులు లేకుండా ప్రసవం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సమయంలో తల్లి , బిడ్డకు అవసరమైన మందులు , టీకాలు ఉచితంగా అందించబడతాయని తెలిపారు. కాన్పు తర్వాత 102 వాహన సేవ ద్వారా తల్లిని బిడ్డతో కలిపి ఇంటి వద్ద దింపే సదుపాయం కూడా ఉందని వివరించారు. పోషకాహాలు కలిగిన మెంతికూర , తోటకూర , పుంటికూర వంటి ఆకుకూరలను పప్పుతో కలిపి వారానికి కనీసం రెండు సార్లు తినాలని చెప్పారు.అలాగే గ్లాస్ పాలు , కొబ్బరి ముక్కలు (ఎండినవి లేదా తాజా) , పల్లీలు బెల్లంతో కలిపి , ఖర్జూరాలు , డ్రైఫ్రూట్స్ తీసుకోవాలని సూచించారు. హిమోగ్లోబిన్ శాతం తక్కువగా ఉన్నప్పుడు డాక్టర్ సూచన మేరకు ఐరన్ ట్యాబ్లెట్స్ లేదా ఇంజక్షన్ రూపంలో తీసుకోవడం సూచించారు. ఈ రకమైన ఆహారం ద్వారా గర్భిణికి శారీరకంగా , మానసికంగా ఎదుగుదల ఉంటుంది. పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా పుడతారు అన్నారు. అలాగే కాన్పు అయిన తర్వాత ఒక గంటలోపు ముర్రు పాలను తప్పకుండా ఇవ్వాలనే అంశంపై కూడా గర్భిణికి అవగాహన కల్పించారు.తద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుతాయని తెలియజేశారు. అదేవిదంగా అంగన్వాడీ టీచర్లు , ఆశా వర్కర్లు , ఏఎన్ఎంలు తరచూ గర్భిణుల ఇండ్లను సందర్శించి గర్భిణి స్త్రీల ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని వారికీ తగిన సలహాలు , సూచనలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి మనోహర్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగరాజు గుప్తా జన్మదిన వేడుకలు...



**రామాయంపేట అక్టోబర్ 25( మన వార్త ప్రతినిధి)** కాంగ్రెస్ పార్టీ నాయకుడు పేదల కోసం ఎన్నో సహాయ సహకారాలు అందించిన మహా గొప్ప వ్యక్తి నాల్గవ వార్డు మాజీ కౌన్సిలర్, ప్రముఖ వ్యాపారవేత్త, సేవా తత్పరులు గజవాడ నాగరాజు గుప్తా జన్మదిన వేడుకలను రామాయంపేట పట్టణంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు ఘనంగా నిర్వహించారు అనంతరం మాజీ జెడ్పిటిసి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సరాఫ్ యాదగిరి తో పాటు నాయకులు మాట్లాడుతూ పట్టణ కౌన్సిలర్ గా ఉంటూ రామాయంపేట అభివృద్ధి పట్ల అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి, సామాన్యుల సమస్యలకు తక్షణ స్పందనతో ప్రజల మనసు గెలుచుకున్న మానవతావాది గజవాడ నాగరాజు గుప్తా అని వారు కొనియాడారు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రజల హృదయాల్లో చేరగని ముద్ర వేసుకున్న ప్రముఖ వ్యాపారవేత్త నాగరాజు గుప్తా అని అన్నారు, ఆ భగవంతుడు ఆయనకు నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలు కల్పిస్తూ ముందు ముందు మరింత ఉన్నత స్థానంలో ఉంటూ ఉన్నత స్థాయికి ఎదిగే విధంగా చూడాలని భగవంతుని కోరుకున్నట్లు వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సరాఫ్ యాదగిరి, తో పాటు సరాఫ్ శ్యాంసుందర్, స్వరాజ్, అనిల్ కుమార్, చింతల యాదగిరి, మాసుల శంకర్, నాగరాజు మల్యాల కిషన్, తదితరులు పాల్గొన్నారు

## జిల్లా పరిషత్ హై స్కూల్ ఆకస్మిక తనిఖీ...



**-పనుల జాప్యం పై అలసత్వం వహిస్తే ఉపేక్షించేదు...**
**-పంచాయతీ రాజ్ ఏఈ పై జిల్లా కలెక్టర్ ఆగ్రహం...**
**-కిచెన్ షెడ్ పనులు వారం రోజుల్లోగా పూర్తి చేయాలి...**
**-ఆదేశాలు జారీ చేసిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ / 25 / మన వార్త జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలో శనివారం రోజు జిల్లా పరిషత్ హై స్కూల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్..విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ప్రతిరోజు మెనూ ప్రకారం విద్యార్థులకు రుచికరమైన భోజనం పెడుతున్నారా..లేదా అని పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని సంబంధిత అధికారులకు తెలిపారు. స్కూల్ ఆవరణలో పిచ్చి మొక్కలు ఉన్నాయి వెంటనే మొత్తం శుభ్రం చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. కిచెన్ షెడ్ పనులు ఇంకా పూర్తి చేయక పోవడంపై పంచాయతీ రాజ్ ఏ.ఈ పై ఆగ్రహం వ్యక్తం చేస్తు వారం రోజుల్లోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. స్కూల్ గేటు కింద భాగంకు ఇనుప గ్రిల్స్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సంవత్సరం 10 వ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం 100 శాతం రావాలని , తదనుగుణంగా విద్యార్థులను ఒకటికి రెండుసార్లు చదివించాలన్నారు. ఇప్పటి నుండే చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిని దత్తత తీసుకొని వారిని పది పరీక్షల్లో పాస్ అయ్యే బాధ్యత తీసుకోవాలని తెలిపారు.ప్రతి విద్యార్థి పాస్ అయ్యే విధంగా ఉపాధ్యాయులు తగిన సూచనలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి...




**- టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు...**
**- ఫెడరేషన్ సభ్యులకు గుర్తింపు కార్డుల పంపిణీ...**

**జమ్మికుంట, అక్టోబర్ 25( మన వార్త ప్రతినిధి):**జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం మరింత జాప్యం చేయడం తగదని, దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్నా.. జర్నలిస్టుల సమస్యలను ఇంత వరకు పరిష్కరించలేదన్నారు. శనివారం జమ్మికుంట పట్టణంలోని టిడబ్ల్యూజేఎఫ్ కార్యాలయంలో నియోజకవర్గ కమిటీ అధ్యక్షులు సౌడమల్ల యోహాన్ ఆధ్వర్యంలో ఫెడరేషన్ సభ్యులకు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హాజరైన జిల్లా కార్యదర్శి కుతాడి బాపురావు మాట్లాడుతూ మెజారిటీ జర్నలిస్టుల జీవన పరిస్థితులు దయనీయంగా మారుతున్నాయని, ముఖ్యంగా గ్రామీణ విలేకరుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పదేళ్లు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా ద్రోహం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత జర్నలిస్టులకు ఒరిగిందేమి లేదన్నారు. కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా కొత్త అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జిల్లాలో అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు సౌడమల్ల యోహాన్, ఏ బూ సి సంపత్, టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు భూపతి సంతోష్, అరికిల్ల భానుచందర్,దొడ్డే రాజేంద్రప్రసాద్, కందుకూరి రాజు, నరేష్, రచ్చ రవికృష్ణ, కొక్కుల శ్రీరామ్, నాగపురి రాజు, గుండ రాజేంద్రప్రసాద్, తాళ్లపల్లి నవీన్, కె .వంశి, పెద్ది సంతోష్, జీడి రాజు, దొడ్డే శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నవభారతి ప్రైవేట్ లిమిటెడ్ సంస్థను ప్రారంభించిన మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ..



**కరీంనగర్, అక్టోబర్ 25 ( మనవార్త )** కరీంనగర్ పట్టణంలో హోమ్ కేర్ ప్రొడక్ట్స్ నవభారతి ప్రైవేట్ లిమిటెడ్ సంస్థను మానకొండూర్ ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ చేతుల మీదుగా మదర్ డిపోను కరీంనగర్ లో ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవభారత్ ప్రొడక్ట్స్ అందరూ వాడాలని, మిగతా ప్రొడక్ట్స్ కంటే తక్కువ ధరలతో కొనుగోలుదారులకు సరసమైన ధరలకు అందుబాటులో ఉన్నాయని అన్నారు. వీటిలో హోమ్ కేర్, కార్ కేర్, హౌస్ కీపింగ్ , డిస్పోజబుల్ ప్రొడక్ట్స్ అందుబాటులో ఉన్నాయని మార్కెట్లో రన్నింగ్ లో ఉన్న అన్ని ప్రొడక్ట్స్ కంటే తక్కువ ధరలకు ఎక్కువ ఆరోగ్యాన్ని, శుభ్రతను అందజేస్తుందని, డి మార్ట్ లాంటి కంపెనీలు పెద్దపెద్ద సిటీలలోనే అవైలబుల్ గా ఉన్నాయని, నవభారతి కంపెనీ తెలంగాణ మొత్తం చిన్న చిన్న మండలాలలో సైతం అవైలబుల్ గా ప్రజలకు అందుబాటులో ఉంటుందని అన్నారు. మిగతా ప్రొడక్టుల కంటే నవ భారతి ప్రొడక్ట్స్ వన్ మన దేశంలో తయారైనటువంటి వస్తువులను వాడి ఆరోగ్యంగా ఉండాలని అలాగే ఈ కంపెనీ నిరుద్యోగులకు కూడా అవకాశం కల్పిస్తుందని, ఈ సంస్థ తెలంగాణ అంతా సప్లై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఎం ఎల్ సీ జీవన్ రెడ్డి, దొడ్డే సుందరం, మహమ్మద్ నవీద్ భాష, పంకజ్ సింగ్ రాజ్ పుట్, నవ భారత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తన ఆట పాటతో ఉద్యమానికి ఊపు తెచ్చిన కళాకారుడు రంగు రంగాచార

**-రంగాచారి వర్ధంతి సభలో బెజవాడ రవిబాబు...**

**మధిర,అక్టోబర్ 25(మన వార్త):**తన ఆట పాటతో ప్రజల్లో చైతన్యం నింపి ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను పోరాటం వైపు



నడిపించిన సేనాధిపతి ప్రజానాట్యమండలి కళాకారుడు అమరజీవి కామ్రేడ్ రంగు రంగాచారి అని కొనియాడారు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు. శనివారం సిపిఐ మడుపల్లి కార్యాలయంలో అమరజీవి కామ్రేడ్ రంగు రంగాచారి నాలుగవ వర్ధంతి వేడుకలు పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.ముందుగా రంగాచారి చిత్రపటానికి నేతల పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం అన్నవరపు సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సభలో బెజవాడ రవిబాబు మాట్లాడుతూ, రంగు రంగాచారి తొలి తెలంగాణ ఉద్యమంలో ప్రజానాట్యమండలి కళాకారుడిగా పాడి ఆడిన ప్రతి పాట ఆనాటి తెలంగాణ ఉద్యమంలో సరికొత్త ఊపును తీసుకొచ్చింది అని అన్నారు.భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో అనేక ప్రజా వ్యతిరేక ఉద్యమాలు మధిర ప్రాంతంలో జరిగాయని ఆ ఉద్యమాల్లో పాల్గొన్న రంగాచారి తన ఆటపాటతో ప్రజా పోరాటాలకు కొత్త ఊపు తెచ్చారన్నారు.అమరుల ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా వ్యతిరేక విధానాలపై నేటితరం కమ్యూనిస్టులు పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ సభలో సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు,సిపిఐ జిల్లా సమితి సభ్యులు పెరుమాళ్ళపల్లి ప్రకాశరావు ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో జల్లా బ్రహ్మం,అన్నవరపు సత్యనారాయణ,అమరజీవి రంగాచారి కుమారుడు రంగు నాగ కృష్ణ, నరసింహారావు, అప్పారావు,ఎస్ కె కొండ,మడుపల్లి సిపిఐ గ్రామ శాఖ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## లాటరీ పద్ధతి ద్వారా ఏ4 మద్యం దుకాణాలు డ్రా...



**యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ / 25 / మన వార్త జిల్లా ప్రతినిధి** 2025-27 సంవత్సరమునకు గాను ఏ4 మద్యం దుకాణాలకు లాటరీ పద్ధతి ద్వారా తేది 27.10.2025 ( సోమవారం) రోజున సోమ రాధాకృష్ణ ఫంక్షన్ హాల్ , రాజేంద్ర నగర్ రాయగిరి , భువనగిరి మున్సిపాలిటీ, యాదాద్రి భువనగిరి జిల్లా నందు జిల్లా కలెక్టర్ చేతుల మీదగా జిల్లాకు సంబంధించిన (82) మద్యం దుకాణాలకు గాను (2776 ) దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని అన్నారు. సోమవారం ఉదయం 11:00 గంటలకు లాటరీ పద్ధతి ద్వారా డ్రా తీయబడునని జిల్లా కలెక్టర్ నేడొక ప్రకటనలో తెలిపారు. కావున ఏ4 మద్యం దుకాణాలకు సంబంధించి 2025-27 సంవత్సరానికి గాను మద్యం పాలసీలో దరఖాస్తు చేసిన అభ్యర్థులు తేదీ 27 అక్టోబర్ 2025 అనగా సోమవారం నాడు ఉదయం 10 గంటల వరకు వేదిక వద్దకు రాగలరని జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు త్వరగా పరిష్కరించాలని కమీషనర్ కి వినతి పత్రం ఇచ్చిన సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అల్లి దేవేందర్



**చేవెళ్ల: అక్టోబర్ 25(మన వార్త ప్రతినిధి)** చేవెళ్ల మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చేవెళ్ల పురపాలక సంఘం కమిషనరని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ వారం రోజులలో పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అల్లి దేవేందర్, మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు గంగారం నరేష్ ఉపాధ్యక్షులు దస్తగిరి జనార్ధన్ మల్లేష్ బాల్రాజ్ జంగయ్య మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**అక్టోబర్ 25 మన వార్త ప్రతినిధి శ్రీనివాస్** కొడిమ్యాల మండల కేంద్రంలో సెర్ప్(ఐకెపి) ద్వారా ఏర్పాటు చేసినటువంటి చెప్యాల మరియు కొడిమ్యాల గ్రామాల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గౌరవ శాసన సభ్యులు శ్రీ మేడిపల్లి సత్యం గారు మరియు కలెక్టర్ సత్యప్రసాద్ గార్ల చేతుల మీదుగా ప్రారంభించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఆర్డీఓ రఘువరన్,సివిల్ సప్లై అధికారులు,మండల ప్రత్యేక అధికారి శ్యామ్ ప్రసాద్, ఏయంసి వైస్ ఛైర్మెన్ జీవన్ రెడ్డి,డైరెక్టర్లు,ప్యాక్స్ ఛైర్మెన్లు రాజా నర్సింగరావు,రవీందర్ రెడ్డి,యమ్మర్వో కిరణ్ కుమార్,ఎంపిడిఓ స్వరూప,యం.ఏ.ఓ జ్యోతి,ఎపియం ధ్యావ మల్లేశం, మండల సమాఖ్య అధ్యక్షులు పద్మ, సీసీలు శ్రీనివాస్,విరాకుమార్, స్వరూప,విఓఏలు మంజుల,అన్నపూర్ణ,గ్రామ సంఘాల అధ్యక్షులు,ఏఈఓలు, మహిళలు,రైతులు,గ్రామ ప్రజలు,హమాలీలు పాల్గొన్నారు.

## సిరిసిల్ల మున్సిపాలిటీ మాస్టర్ ప్లాన్ పకడ్బందీగా అమలు చేయాలి

**-ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్...**
**-అమృత్ 2.0 కు సిరిసిల్ల మున్సిపాలిటీ ఎంపిక...**
**-వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం...**

**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ - 25 (మన వార్త ప్రతినిధి )** సిరిసిల్ల మున్సిపాలిటీ మాస్టర్ ప్లాన్ పకడ్బందీగా అమలు చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. అమృత్ 2.0 పథకం కింద సిరిసిల్ల మున్సిపాలిటీలో మాస్టర్ ప్లాన్ అమలుకు మొదటి కన్సల్టేటివ్ వర్క్ షాప్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో వివిధ శాఖల అధికారులతో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ,జీఐఎస్ సాంకేతికత ఆధారంగా బేస్ మ్యాప్స్, ల్యాండ్ యూజ్ మ్యాప్స్, మాస్టర్ ప్లాన్‌లు, అర్బన్ జియో-పోర్టల్ సిరిసిల్ల మున్సిపాలిటీ అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. ఇప్పటికే సర్వే ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో డ్రోన్ సర్వే పూర్తిచేయడంతో పాటు, సోషియో ఎకమిక్ సర్వే నిర్వహించినట్లు వెల్లడించారు. వివిధ జిల్లా శాఖ అధికారులు సంబంధిత వివరాలు మొత్తం అందజేయాలని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో ఆయా శాఖల్లో చేపట్టిన అభివృద్ధి పనులు, భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి పనులకు చేసిన ప్రణాళికల వివరాలు అందించాలన్నారు. మాస్టర్ ప్లాన్ అమలుతో మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్యం, త్రాగునీరు, డ్రైనేజీలు, రోడ్లు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలు మెరుగుపడతాయని వివరించారు.వారం రోజుల్లోగా వివిధశాఖల జిల్లా అధికారులు సంబంధిత డేటా, ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి, భవిష్యత్తులో చేపట్టాల్సిన పనుల వివరాలు అందజేయాలని సూచించారు. మాస్టర్ ప్లాన్ అమలులో సంబంధిత అధికారులం దరూ భాగస్వామ్యం అవ్వాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, జీ ఐ ఎస్ హబ్ డీటీసీపీ ప్రాజెక్ట్ డైరెక్టర్ అశ్విని యాదవ్, డీ టీ సీ పీ వో వరంగల్ ఏడీ జ్యోతి, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, డీటీసీపీవో అన్సారి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## ప్రమాదకరంగా రోడ్డుపక్కన పాడుబడ్డ బావి



**మునగాల అక్టోబర్ 25(మన వార్త ప్రతినిధి)**మునగాల మండలం విజయరాఘవాపురం గ్రామ శివారులో ప్రధాన రహదారి పక్కన గల పాతబావి వర్షం నీళ్లతో నిండి రోడ్డు పైకి నీళ్లు వచ్చి ప్రమాదకరంగా మారింది. నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగించే ఈ రోడ్డుపైకి నీళ్లు చేరడంతో రోడ్డు మొత్తం గుంతలుపడి ధ్వంసమైంది.నీళ్లలో నుండి ప్రయాణించే ఆటోలు,ద్విచక్ర వాహనాలు ఎక్కడ గుంత ఉందో తెలియక ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణాలు చేస్తున్నారు.రాత్రి వేళల్లో ఈ రోడ్డుపై ప్రయాణం చేయాలంటే నరకం చూడాల్సిందే.ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకుని వీలైనంత త్వరగా డబుల్ రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేయాలని,అప్పటి వరకు రాకపోకలకు ఇబ్బంది లేకుండా ఈ బావి దగ్గర తాత్కాలిక మరమ్మతులు చేయాలని,ఈ రోడ్డుపై నిత్యం ప్రయాణించే మునగాల మండలంలోని రేపాల, నర్సింహులగూడెం,సీతానగరం,తండా,జగన్నాథపురం, విజయరాఘవాపురం గ్రామాల ప్రజలు,వాహనదారులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

## అందుబాటులో ఉండాలి సేవలు అందించాలి...

**-ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్...**
**-ఖరీఫ్ సీజన్ పంట ఉత్పత్తుల కొనుగోలుపై టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష...**

**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ - 25 (మన వార్త ప్రతినిధి)** ఖరీఫ్ సీజన్ సందర్భంగా రైతులకు అందుబాటులో ఉండాలని, సేవలు అందించాలని ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ ఆదేశించారు. ఖరీఫ్ సీజన్ నేపథ్యంలో జిల్లాలోని డిఆర్డిఓ, డిసిఓ, డిసిఎస్ఓ, డిసిఎంఎస్, మార్క్ ఫెడ్, మార్కెటింగ్ శాఖ, మెప్మా తదితర వ్యవసాయ తదితర శాఖల అధికారులతో ఇంచార్జ్ కలెక్టర్ శనివారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వరి, పత్తి, మక్కల ఇతర పంటల సాగు, దిగుబడి కొనుగోలు కేంద్రాలకు వస్తుందని వివరించారు. ఆయా శాఖల అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలని, అన్ని వసతులు కల్పించాలని ఆదేశించారు. రైతులు తమ పంట ఉత్పత్తులకు మద్దతు ధర పొందేలా అవగాహన కల్పించాలని సూచించారు.



## అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి




**-తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ డిమాండ్...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 25 (మన వార్త ప్రతినిధి )** సుజాతనగర్ లో చింతలపూడి సత్యం భవన్లో తెలంగాణ రైతు సంఘం మండల మహాసభ లో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ నుంచి ఇప్పటివరకు దాదాపు నాలుగు నుంచి ఐదు నెలల దాకా ఎడతెరపు లేకుండా కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు ఎకరాం పత్తి కి 50 నుంచి 60 వేల వరకు పెట్టుబడి పెట్టటం జరిగిందని ఈ వర్షాల వల్ల చేతికొచ్చిన ప్రతి దెబ్బ తినటం వల్ల రైతులు అప్పులు పాలు అవుతారని ప్రభుత్వం తడిసిన పత్తిని సైతం సి సి ఐపత్తి కేంద్రాల ద్వారా పత్తిని కొనుగోలు చేయాలని సి సి ఐక్వింటాలుకు మద్దతు ధర 11000 రూపాయలు ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం తరపున ఆయన డిమాండ్ చేసారు. ఈకార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు యలమంచిలి వంశీ కృష్ణ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కున్సోత్ ధర్మ ,కాట్రాల తిరుపతిరావు,బచ్చలికూర శ్రీనివాస్, బాలు వెంకటేశ్వర్లు, భూక్యా శంకర్, నల్లగొపు పుల్లయ్య, లిక్కి నాగరాజు, ఉడుగుల శ్రీకాంత్,గుగులోత్ జగన్,కున్సోత్ కిషన్,ఏడు కొండలు,మేకల శంకర్,దొడ్డి సత్యనారాయణ గడ్డం సురిందర్,గుగులోత్ దేవిజ,గుగులోత్ రత్న, తదితరులు పాల్గొన్నారు

### పాల్వంచ మండల మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షులు నీరుడు నరసింహారావు మృతికి నివాళులర్పించిన

## రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల,కాంగ్రెస్ నాయకులు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 25( మనవార్త ప్రతినిధి )** పాల్వంచ మండలం మాజీ మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు నీరుడు నరసింహారావుఅనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం పాల్వంచ మండలం పరిధి పుల్లాయిగూడెం లోని ఆయన భౌతిక కాయానికి రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు తో పాటు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన కుమారుడు నీరుడు రామకృష్ణ తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం, ప్రగాఢ సానుభూతి తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నరసింహారావు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జాలే జానకిరెడ్డి,మాజీ జడ్పిటిసి సభ్యులు ఎర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న,నీరుడు రఘు,శెట్టిపల్లి తిరుపతయ్య,భూక్య బాసు,భగ్య తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ కాశీనాయన ఆశ్రమంలో మధ్యాహ్నం బిక్ష కార్యక్రమం...


**-ఉమా శంకర్ రెడ్డి గురుస్వామి...**

**చేవెళ్ల: అక్టోబర్ 25 (మన వార్త ప్రతినిధి)** ఎంతోమంది అన్నార్తుల ఆకలి తీర్చడానికి రాయలసీమ జిల్లాల్లో నెలకొల్పిన శ్రీశ్రీ కాశీనాయన క్షేత్రం కర్నూలు జిల్లా ఓబులాపురం గ్రామం జాతీయ రహదారి పక్కనే ఉన్న శ్రీ కాశీనాయన ఆశ్రమంలో ఈరోజు మన గురుస్వామి మహాపాదయాత్ర బృందం భిక్ష కార్యక్రమం కోసం అవడం జరిగింది. ఈ రోజు భిక్ష కార్యక్రమాన్ని ఉమాశంకర్ రెడ్డి గురుస్వామి వారి అన్నగారైన సీతారాం రెడ్డి గురుస్వామి వారి ధర్మపత్ని లోకేశ్వరి వారి కుమారుడు, కుమార్తె మన గురు స్వామి మహాపాదయాత్ర బృందం లో స్వాములకు సౌకర్యాలు ఏర్పాటు చేస్తూ గత నాలుగు సంవత్సరాలుగా పాదయాత్రగా వస్తున్న స్వాముల సేవలోనే ఉంటున్న పురుషోత్తం రెడ్డి స్వామి, చిరంజీవి సౌభాగవతి వసుంధర రోజు స్వాములకు బిక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉమాశంకర్ రెడ్డి గురుస్వామి మాట్లాడుతూ ఎంతోమంది అన్నార్తుల ఆకలి తీర్చుతున్న శ్రీ శ్రీ కాశీనాయన ఆశ్రమాలు రాయలసీమ జిల్లాల్లో చాలా ప్రాంతాల్లో నెలకొల్పబడి వృద్ధులకు అనాధలకు ఆశ్రయమిస్తూ వారి ఆకలి తీర్చే అన్నదాన సత్రాలుగా వెలుగొందుతున్నాయని మరి అటువంటి కాశీనాయన ఆశ్రమంలో శుభకార్తీక మాసం మొదటి శనివారం రోజున స్వాములకు భిక్షా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం కోసం సీతారాంరెడ్డి గురుస్వామి కుటుంబ సభ్యులు ఎంత దూరం రావడం నిజంగా ఎంతో ఆనందదాయకమని నిరంతరం స్వాముల సేవలోనే పాల్గొంటూ గత నాలుగు సంవత్సరాలుగా పాదయాత్రగా వస్తున్న మాకు కావాల్సిన సామాగ్రిని సహకారాన్ని అందిస్తున్న సీతారాంరెడ్డి గురుస్వామి కుటుంబ సభ్యుల పైన శ్రీ అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని మన గురు స్వామి మహా పాదయాత్ర బృందం స్వాములందరి తరపున అన్నదాన ప్రభువైన శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి వారిని వేడుకుంటున్నట్లు ఉమా శంకర్ రెడ్డి గురుస్వామి తెలియజేశారు. గడిచిన నాలుగు ఐదు రోజులుగా ఈ కాశీనాయన ఆశ్రమంలో కొన్ని అనివార్య కారణాలవల్ల అన్న ప్రసాద సేవా కార్యక్రమం నిలిచిపోయిందని హైదరాబాద్ నుండి పాదయాత్రగా వస్తున్న అయ్యప్ప స్వాముల బృందాలే తమ ఆకలి తీరుస్తున్నారని ఇక్కడ ఉన్న వృద్ధులు వికలాంగులు మహిళలు యాత్రికులు తెలియజేశారు. మరి ఇంతమంది ఆకలి తీర్చే అవకాశం అయ్యప్ప స్వాములకు రావడం నిజంగా చాలా అదృష్టమని మరి ఇటువంటి క్షేత్రంలో అన్న ప్రసాద సేవకై వచ్చిన సీతారాం రెడ్డి గురుస్వామి ధన్యులని మన గురుస్వామి మహా పాదయాత్ర బృందం సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు ఎనికె పల్లి ముత్యం రెడ్డి స్వామి, వేమారెడ్డి స్వామి, నస్కల్ గోపాల్ రెడ్డి స్వామి, యాదయ్య స్వామి, మనసాన్పల్లి సిద్దు స్వామి, శంకర్ పల్లి రఘురాం రెడ్డి స్వామి, మున్న స్వామి, శ్రీరామ్నగర్ రఘురాం రెడ్డి స్వామి, రామంతపూర్ శ్రీకాంత్ రెడ్డి స్వామి, హైతబాద్ మల్లేష్ స్వామి, ప్రొద్దుటూరు లక్ష్మారెడ్డి స్వామి, మాసోనీ గూడెం లక్ష్మణ్ రెడ్డి స్వామి, కందవాడ రాంరెడ్డి స్వామి, వివిధ గ్రామాల గురు స్వాములు, స్వాములు పాల్గొన్నారు.



### చేవెళ్ల పోలీస్ స్టేషన్ కార్యాలయంలో నూతనంగా సీసీ టీవీ కమాండ్ కంట్రోల్ సెంటరను ఏర్పాటు చేసిన సైబరాబాద్ కమీషనర్

**చేవెళ్ల: అక్టోబర్ 25 ( మన వార్త ప్రతినిధి)** ఏర్పాటు సిసి కెమెరాల కమాండ్ కంట్రోల్ రూమ్ ను సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చేవెళ్ల టౌన్ కాకుండా 20 గ్రామాలలో 500 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. ప్రధానంగా రహదారుల పైన జరుగుతున్న ప్రమాదాలను గుర్తించడానికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. బీజాపూర్ జాతీయ రహదారిపై 4 సంవత్సరాలలో రిసార్ట్లు, ఫామ్ హౌస్ లు చాలా పెరిగాయి. అందువల్ల రోడ్డు రద్దీగా ఉంటుందన్నారు. ఈ రోడ్డుపై ఎక్కువగా 2 విల్లర్ ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయన్నారు. ఎక్కువ ప్రమాదాలు జరిగిన స్థలాలను గుర్తించి అక్కడ ట్రాఫిక్ సంబంధించిన ఏర్పాట్లు చేశామన్నారు. డ్రగ్స్, గంజాయి పై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. సైబర్ క్రైమ్ కేసులు ఇక్కడ కూడా వస్తున్నాయన్నారు. 2024, కంటే 2025 లో సైబర్ క్రైమ్ కేసులు చాలా తగ్గాయి అన్నారు. సీసీ కెమెరా కమాండ్ కంట్రోల్ రూం ఏర్పాటు చేసినందుకు చేవెళ్ల ఇన్స్పెక్టర్ ను, పోలీసులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిపి, ఏసిపి, సిఐ, ఎస్ లు చేవెళ్ల పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు




**అక్టోబర్ 25 మన వార్త ప్రతినిధి** కొడిమ్యాల :గంజాయి అమ్ముతున్నాడన్న తగు సమాచారం మేరకు రాత్రి సమయంలో కొడిమ్యాల గ్రామ శివారులో వ్యవసాయ మార్కెట్ యార్డ్ కి సమీపంలో గంజాయి కలిగి ఉన్న చర్ల రఘురాం అలియాస్ లక్కీ,మరియు గుమ్మడి దారి ఆదిత్య కొడిమ్యాల అను ఇద్దరిని కొడిమ్యాల ఎస్ఐ గారు తన యొక్క సిబ్బందితో కలిసి పట్టుకొని విచారించి వారి వద్ద నుండి 70 గ్రాముల నిషేధిత గంజాయి పట్టుకోవడం జరిగింది చర్ల రఘురాం ఇట్టి గంజాయిని బల్లార్ష పట్టణం లో ఒక గుర్తు తెలియని వ్యక్తి వద్ద నుండి కొనుగోలు చేయడం జరిగింది అని విచారించగా తెలిపినాడు. ఇట్టి విషయంపై కొడిమ్యాల పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగినది.

## భద్రాచలంలో ట్రావెల్ బస్సులకు ఎంవీఐ స్పెషల్ డ్రైవ్



**-భద్రాచలం ఎంవీఐ వెంకట పుల్లయ...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 25 (మన వార్త ప్రతినిధి)**భద్రాచలంలో ట్రావెల్ బస్సులకు ఎంవీఐ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. కర్నూల్ లో జరిగిన బస్సు ప్రమాదం నేపథ్యంలో నేపథ్యంలో భద్రాచలం నుండి బయలుదేరే ట్రావెల్ బస్సులు చెకింగ్ చేసారు. అనుమతులతో పాటు సెప్టి ప్రకాశించు అన్ని పాటించాలని, ప్రయాణికులకు ఏ విధంగా ఉండాలో ప్రస్తుతం ఏవిధంగా ప్రయాణించాలో సూచన చేశారు. ప్రమాదాలు జరిగేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రయాణికులకు తెలియజేయాలని భద్రాచలం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వెంకటప్ప పుల్లయ్య ప్రయాణికులకు సూచనలు చేశారు. ఎప్పటికప్పుడు తనిఖీలు ఉంటాయని ఏటువంటి అనుమతులు లేకపోయినా కేసులు నమోదు చేస్తామని హెచ్చరికలు జారీ చేశారు.

## అనాథలకు దుప్పట్లు పంపిణీ చేయించిన బెజుగం కుటుంబం



**జహీరాబాద్, అక్టోబర్ 25 (మన వార్త):** జహీరాబాద్ పట్టణ ప్రముఖ వ్యాపారవేత్త బెజుగం రాజేశ్వర్ ఆయన కుమారుడు బెజుగం అనిల్ కుమార్ లు దుప్పట్లు పంపిణీ చేయించారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణ వాస్తవ్యులు స్థానిక బెజుగం రాజేశ్వర్ క్లాత్ మర్చంట్ యజమానులు అయిన బెజుగం కుటుంబ సభ్యులు అందించిన దుప్పట్లను వారి అనుచరుల ద్వారా పట్టణంలోని బస్టాండ్ వద్ద, రైల్వే స్టేషన్ వద్ద, ఆయా వీధుల రోడ్ల పక్కన నివసిస్తున్న పేదలకు, అనాథలకు అవసరమైన దుప్పట్లను ఉచితంగా అందించారు. అదే విధంగా పట్టణంలోని అన్నదాన సేవా సమితి సభ్యులకు బియ్యం సహాయం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు అవసరమైన కనీస అవసరాలు కూడు, గుడ్డ అందించడంలో మానసిక తృప్తి లభిస్తుందని, ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టి వారి ఆకలి తీర్చడంలోనే పరమాత్ముడు ఉన్నాడని అన్నారు.

## 19వ రోజుకు చేరుకున్న కార్మికుల సమ్మె నేడు మౌన ప్రదర్శన నిర్వహించిన కార్మికులు

**చేగుంట అక్టోబర్ 25 ( మన వార్త ప్రతినిధి)** చేగుంట మండలం వడియారం గ్రామ శివారులోని అపోలో ట్యూబ్స్ పరిశ్రమ కార్మికులు చేపడుతున్న సమ్మె నేడు 19వ రోజుకు చేరుకుంది, సమ్మెలో భాగంగా నేడు మౌన ప్రదర్శన నిర్వహించారు 15 సంవత్సరాలుగా పనిచేస్తున్న పర్మినెంట్ యూనియన్ కార్మికులను ఢిల్లీ చత్తీస్గడ్ లాంటి రాష్ట్రాలకు ముగ్గురు కార్మికులను అక్రమంగా బదిలీ చేసినందుకు నిరసనగా 68 మంది కార్మికులు సమ్మె బాట పట్టారు, అక్రమ బదిలీలను వెంటనే నిలిపివేయాలని పర్మినెంట్ కార్మికులకు వడియారంలోని అపోలో ట్యూబ్స్ పరిశ్రమలోనే విధులు కల్పించాలని వారు డిమాండ్ చేశారు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,మెదక్ ఎంపీ రఘునందన్ రావు,కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి లను కలిసి సమస్యలను విన్నవించుకున్నట్టు తెలిపారు, ఇప్పటికైనా కార్మికుల సమస్యను పరిష్కరించి కార్మికులకు న్యాయం చేయాలని వారు కోరారు, 19 రోజులుగా సమ్మె నిర్వహిస్తున్న అపోలో పరిశ్రమ యాజమాన్యం మొండివైఖరి వ్యవహరిస్తుందని ముగ్గురు కార్మికులను అక్రమంగా బదిలీలు చేశారని వెంటనే ఆ బదిలీలను ఆపాలని వారు డిమాండ్ చేశారు, పరిశ్రమ యాజమాన్యం మొండి వైఖరి వీడనాడి కార్మికులకు న్యాయం చేయాలని వారు కోరారు, కార్మికులకు న్యాయం జరిగేంత వరకు పోరాటం ఆగదని, ఇంకా శాంతియుతంగానే సమ్మె చేస్తున్నామని, దీపావళికి ఇవ్వాల్సిన బోనస్ కానీ, గిఫ్టులు కానీ ఇవ్వలేదని అపోలో ట్యూబ్స్ పరిశ్రమ యాజమాన్యం మొండివైఖరి వ్యవహరిస్తే కార్మికుల సమస్యలను నెరవేర్చే వరకు సమ్మె విరమించేది లేదని కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో అపోలో పరిశ్రమ మజ్దూర్ సంగ్ జనరల్ సెక్రెటరీ కుల్ల నర్సింలు, కోశాధికారి కుంట రాజ్ కుమార్, మిరుదొడ్డి కుమార్, చవాన్ సురేష్, నవీన్ యాదవ్ సునీల్ పాస్వన్, నందాల శ్రీనివాస్, అపోలో పరిశ్రమ యూనియన్ కార్మికులు పాల్గొన్నారు.



## ఘనంగా నాగుల చవితి వేడుకలు



**-పుట్టకి పాలు పోసి మొక్కలు చెల్లించుకున్న భక్తులు...**

**మధిర,అక్టోబర్ 25(మన వార్త):**నాగుల చవితి వేడుకలు దెందుకూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో శనివారం వైభవంగా జరిగాయి.ఖమ్మం జిల్లా మధిర మండలం దెందుకూరు గ్రామంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయానికి భక్తులు నాగులు సమితి సందర్భంగా పోటెత్తారు.మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన మహిళలు పుట్టలో పాలు పోసి..ఆపై కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు.స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తుల కోసం ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.ఉదయం 3 గంటల నుంచి భక్తులు స్వామివారి దర్శనం చేసుకొనేనా ఏర్పాట్లు చేశారు.

## కోదాడలో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కవాతు...



**కోదాడ అక్టోబర్ 25 (మన వార్త ప్రతినిధి)** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆవిర్భవించి 100 ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా కోదాడ పట్టణంలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు భారీ కవాతు ప్రదర్శన చేపట్టారు. ఖమ్మం క్రాస్ రోడ్ నుంచి రంగా థియేటర్ చౌరస్తా వరకు పలు ప్రాంతాల వరకు పద సంచాలన్ కొనసాగింది. ఈ సందర్భంగా రోడ్డు వెంట ర్యాలీలో పాల్గొన్న ఆర్ఎస్ఎస్ కార్యకర్తలకు ప్రజలు పూలు చల్లుతూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దేశ,దైవభక్తి కలిగి ఉండాలని ఆర్ఎస్ఎస్ భావాలను గ్రామీణ ప్రాంతాల్లోకి సైతం తీసుకువెళ్లాలని అన్నారు.

## కోదాడ తమ్మరలో భక్తిశ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు...



**కోదాడ అక్టోబర్ 25(మన వార్త ప్రతినిధి)**కోదాడ పట్టణ పరిధిలోని తమ్మర నాగేంద్ర స్వామి పుట్ట వద్ద నాగుల చవితి వేడుకలు శనివారం ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం తెల్లవారుజాము నుంచే మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి పుట్టలో పాలు పోసి స్వామి వార్లకు అభిషేకాలు నిర్వహించి సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి మొక్కులు చెల్లించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం సుబ్రమణ్యేశ్వర స్వామి కళ్యాణాన్ని కనుల పండువగ జరిపారు.భారీగా తరలివచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. పదివేల మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## బిగ్ బాస్ షోను ప్రభుత్వం నిషేధించాలి తాండ బాలకృష్ణ గౌడ్



**గజ్వేల్ అక్టోబర్ 25 మన వార్త ప్రతినిధి** బిగ్ బాస్ షో ను వెంటనే నిషేధించాలని మర్కూక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త, సేవా ఫౌండేషన్ చైర్మన్ తాండ బాలకృష్ణ గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం గజ్వేల్ లో తండా బాలకృష్ణ గౌడ్ మాట్లాడారు.టీవీలో ప్రసారం అవుతున్న బిగ్ బాస్ షోలో సన్నివేశాలు అసభ్యకరంగా ఉంటున్నాయని, దానిలో చూపిస్తున్న ఆటలు విలువలను నాశనం చేస్తున్నాయని ఆరోపించారు. మహిళా, ప్రజా సంఘాలు తమ పోరాటానికి అండగా ఉంటున్నాయన్నారు. బిగ్ బాస్ షో చూడడం వల్ల విద్యార్థులు, యువత పెడదోవ పడుతుందన్నారు. అసభ్యకరమైన సన్నివేశాలు చూపిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బిగ్ బాస్ షో ప్రసారాన్ని నిలిపి వేయాలని డిమాండ్ చేశారు. బిగ్ బాస్ షో నిషేధించేంతా వరకు తమ పోరాటం ఆగదన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన రాష్ట్ర అటవీ శాఖ చైర్మన్ పోదెం వీరయ్య



**వాజేడు అక్టోబర్ 25 మనవార్త** ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన రాష్ట్ర అటవీ శాఖ చైర్మన్ పోదెం వీరయ్య.వాజేడు మండలంలోని టేకులగూడెం గ్రామన్ని రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పైలెట్ ప్రాజెక్టులో భాగంగా గ్రామంలో ఇందిరామ్మ ఇండ్లు నిర్మిస్తుండడంతో శనివారం రోజున రాష్ట్ర అటవీ శాఖ చైర్మన్ పోదెం వీరయ్య ఇందిరమ్మ లబ్ధిదారులతో మాట్లాడుతూ త్వరగా ఇండ్లు నిర్మించుకోవాలని ప్రభుత్వం 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేస్తుందని అన్నారు. గ్రామంలో ఇండ్లు లేని వారికీ త్వరలో ఇండ్లు వచ్చేలా చూస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లె డేనర్ధన్, అటవీ శాఖ అధికారులు,తహసీల్దార్ శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మహిపాల్ ను సన్మానించిన ఎమ్మెల్యే



**కొడిమ్యాల:అక్టోబర్ 25 మన వార్త ప్రతినిధి** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ TUWJ H 143 యూనియన్ మండల అధ్యక్షుడు చొక్కాల మహిపాల్ ను, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సన్మానించారు ఈ కార్యక్రమం లో ప్రెస్ క్లబ్ సభ్యులు, నాయకులు, అధికారులు, రైతులు ఉన్నారు.

## అలుపెరుగని పోరాటానికి దక్కనున్న విజయం...




**-మోకపై గిరిధావర్ విచారణ...**

**-దినిని బట్టి చూస్తే ఈ సమస్య తుదకు చేరినట్టేలా ఉంది..!**

**-తనుగుల గ్రామ దళిత కాలనీ వాసులు వెల్లడి...**

**-కాలనీ పేరు మీద పట్టా చేయాలాని విజ్ఞప్తి...**

**అక్టోబర్ 25 మన వార్త ప్రతినిధి** ధరణి రాకతో దళితుల భూమి అక్రమానికి గురైదాంతో అలుపెరుగక గత రెండు సంవత్సరాల నుండి పోరాడుతున్నా పోరాటం దాదాపు తుదకు చేరినట్టేనని కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం తనుగుల గ్రామానికి చెందిన దళిత కాలనీ వాసులు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా అంబాల రజనీకాంత్ మాట్లాడుతూ ధరణి రాకతో సర్వేనెంబర్ 169/a లో ఉన్న 2.31 గుంటల తమ ఇడ్ల స్థలాల భూమిని అప్పటికి Brs నాయకుల ప్రోత్బలంతో తమ గ్రామానికి చెందిన నిమ్మకాయల నర్సయ్య కు అక్రమంగా పట్టా చేయించారన్నారు.దీనిని తాము గమంచి,ఈ సమస్య పరిష్కారానికై అప్పటి నుండి ఇప్పటికి వరకు అలుపెరుగక పోరాడుతూనే ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు.అంతలోనే కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారం లోకి వచ్చి,భూ భారతి పోర్టల్ ను ప్రవేశ ప్రవేశపెట్టారన్నారు. అందులోనే సాదాబై నామాల పరిష్కారం కూడా భూభారతిలో పరిష్కారం చేస్తామని చెప్పడంతో తమకెంతో ఉత్సాహం వచ్చిందన్నారు.దాంతో తాము తమ భూ సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తే, జమ్మికుంట మండల ఎమ్మార్వో వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం మోకపై,గిరిధావర్ (ఆర్ ఐ)వచ్చి విచారణ చేశారన్నారు.కాగా దినిని బట్టి చూస్తే దాదాపు ఈ సమస్య తుదకు చేరినట్టేనని అన్నారు.ఇంకా తొందరగా,తమ కాలనీ పేరు మీద ఆ ఇండ్ల స్థలాల భూమిని పట్టా చేయాలాని ప్రభుత్వాన్ని వేడుకున్నారు.

## శోభాయమానంగా జమలాపురం యాత్ర...

**-వనయాత్రలో పాల్గొన్న అయ్యప్ప గ్రూపు మర్లపాడు స్వాములు...**

**-ప్రతి సంవత్సరం గురు స్వాములు, కన్నె స్వాములు వనయాత్ర...**

**-25 కిలోమీటర్లు పాదయాత్రలో పాల్గొన్న15 మంది స్వాములు...**



**మధిర అక్టోబర్25(మనవార్త)** మధిర మండలం మర్లపాడు గ్రామ అయ్యప్ప గ్రూపు స్వాముల ఆధ్వర్యంలో శనివారం ఉదయం స్వామి శరణం అయ్యప్ప శరణం శరణం అయ్యప్ప నామస్మరణతో మర్లపాడు నుండి తెలంగాణ రెండవ చిన్న తిరుపతిగా పేరుగాంచిన జమలాపురం వెంకటేశ్వర స్వామి దేవస్థానం, మార్గ మధ్యలో తక్కెలపాడు రాజరాజేశ్వరి అమ్మవారి దర్శనం పాదయాత్ర లో పాల్గొన్న15 మంది గురుస్వాములు, కన్నె స్వాములు.అయ్యప్ప స్వామి కృప దీవెనలు అందరిని సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ అయ్యప్ప గ్రూప్ స్వాములు.

## మునగాల మండల వ్యాప్తంగా భక్తి శ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు



**మునగాల అక్టోబర్ 25(మన వార్త ప్రతినిధి)** మునగాల మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో నాగులచవితి వేడుకలను మహిళలు ఘనంగా చేసుకున్నారు. శనివారం తెల్లవారుజాము నుంచే సమీప పుట్టల వద్దకు వెళ్లి పాలు పోసి పుట్ట చుట్టూ పసుపు దారాలతో అల్లిక లు వేసి కొత్త బట్టలు సమర్పించి నువ్వుల ముద్ద, చలిమిడి పిండి ప్రసాదంగా అందజేశారు. నాగుల చవితిన పుట్టలో పాలు పోస్తే అష్టైశ్వర్యాలు చేకూరుతాయని భక్తుల విశ్వాసం.సౌభాగ్యానికి, సంతానప్రాప్తికి సర్పపూజ చేయడం అనాదిగా వస్తున్న సంప్రదా యం.కుజ, రాహుదోషాలున్నవారు సాంసారిక బాధలున్నవారికి శుభం కలుగుతుందనే నమ్మకం. మహిళలు మంగళకరంగా స్నానమాచరించి పుట్టలో పాలుపోసి నాగదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో మా ప్యానలే గెలుస్తుంది...

**-సత్వరమే పనులు జరిగేలా చూస్తాం...**

**-మా ప్యానల్ అభ్యర్థుల వ్యక్తిత్వం చూసి ఓటెయ్యండి...**

**-కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు...**

**-ప్యానల్ ప్రకటన...**

**కరీంనగర్,అక్టోబర్25( మన వార్త ప్రతినిధి):**కరీంనగర్ జగిత్యాల అర్బన్ బ్యాంకు ఖాతాదారులు సభ్యుల సహకారంతో 100% తమ ప్యానల్ విజయం సాధిస్తుందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. తమ ప్యానెల్ అభ్యర్థులు మంచి అనుభవం మంచి ఆశయం ఆలోచన కలిగిన వారు అని పేర్కొన్నారు. విజయం సాధించిన తర్వాత అర్బన్ బ్యాంకును అద్భుతంగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. స్వచ్ఛమైన నీతిమంతమైన పాలన అందిస్తామని పేర్కొన్నారు. శనివారం సాయంత్రం వెలిచాల ప్రజా కార్యాలయంలో అర్బన్ బ్యాంకు ప్యానెల్ అభ్యర్థులతో కలిసి వెలిచాల రాజేందర్ రావు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాజేందర్ రావు తమ ప్యానల్ అభ్యర్థులను ప్రకటించారు. అర్బన్ బ్యాంకు అభివృద్ధికి చేపట్టే ప్రణాళిక ,గతంలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న వారే మళ్లీ వారే అధికారం కోసం తాపత్రయపడుతున్న అంశంతో పాటు పలు వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా వెల్చాల రాజేంద్రావు మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా కరీంనగర్ అర్బన్ బ్యాంకుకు ఎన్నికలు జరగలేదన్నారు. బ్యాంకుకు సంబంధించిన వివిధ అలిగేషన్లు ఆరోపణలు వచ్చాయని తెలిపారు. ఒకరిపై ఒకరు ఈ విషయంలో దుమ్మెత్తి పోసుకున్నారని చెప్పారు. కోర్టులో కేసులు నడవడం వల్ల ఎన్నికలకు జాప్యం జరిగిందన్నారు. తిరిగి మళ్లీ కోర్టు ఆదేశాల ప్రకారం ఎన్నికలు జరుగుతున్నాయని వివరించారు. తమ ప్యానల్ అభ్యర్థులు గెలిచిన తర్వాత అర్బన్ బ్యాంకు ను పూర్తిస్థాయిలో సంస్కరిస్తామని స్పష్టం చేశారు. ఖాతాదారులు సభ్యులకూ భద్రత కల్పిస్తామని వారి సొమ్ముకు ఎలాంటి డోకా లేకుండా సేవలందిస్తామని తెలిపారు. ప్రస్తుతం అర్బన్ బ్యాంకులో 92 కోట్ల డిపాజిట్లు ఉన్నాయని తమ ప్యానల్ గెలిస్తే ఈ డిపాజిట్లను మూడింతలుగా అయ్యేలా చేస్తామన్నారు. అదేవిధంగా నాలుగు కొత్త బ్రాంచ్ ల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. తమ ప్యానెల్ కు రోజురోజుకు మద్దతు పెరుగుతుందని ఓటర్లు తమకు ఓటు వేసేందుకు ఆసక్తి కనబరుస్తున్నారని రాజేందర్ రావు తెలిపారు.ప్యానెల్ కు మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు విప్ ఆది శ్రీనివాస్ ఆశీర్వాదం, ఆశీస్సులు ఉంటాయని అన్నారు. శనివారం ఉదయం తన ఆధ్వర్యంలో హైదరాబాదులోని మినిస్టర్స్ క్వార్టర్స్ లో కరీంనగర్ అర్బన్ బ్యాంకు ప్యానల్ డైరెక్టర్లు మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాసును మర్యాదపూర్వకంగా కలిశామని వెలిచాల రాజేంద్రావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్యానెల్ డైరెక్టర్లను మంత్రులు, విప్ కు రాజేందర్ రావు పరిచయం చేశానని చెప్పారు. పానల్ డైరెక్టర్లకు మంత్రులు విప్ ప్రత్యేక ఆశీర్వాదం.. ఆశీస్సులు అందజేశారని తెలిపారు. అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో వెలిచాల రాజేందర్ రావు ఆధ్వర్యంలో అభ్యర్థులంతా గెలిచి రావాలని సూచించారని చెప్పారు. గెలిచి వచ్చి అర్బన్ బ్యాంకు ను మరింత అభివృద్ధి చేసుకోవాలని తమకు సూచించారని రాజేందర్ రావు పేర్కొన్నారు. మీ అందరికీ అండగా మేముంటామని మంత్రులు భరోసా కల్పించారని తెలిపారు. తమ ప్యానెల్ కు మంత్రులు విప్ అండగా ఉంటామని ఆశీర్వదించడం ఎంతో బలాన్ని ఇచ్చిందని రాజేందర్ రావు పేర్కొన్నారు. కచ్చితంగా గెలిచి వస్తామని వారికి గంట పదంగా చెప్పామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో రాజేందర్ రావ్ మద్దతిస్తున్న అర్బన్ బ్యాంకు ప్యానల్ అభ్యర్థులు మూల వెంకట రవీందర్ రెడ్డి, ఈ.లక్ష్మణ్ రాజు, అనురాసు కుమార్, వజీర్ అహ్మద్, ఉయ్యాల ఆనందం, చిందం శ్రీనివాస్, నార్ల శ్రీనివాస్, గాదె కార్తీక్, కూసరి అనిల్ కుమార్, మన్నె అనంత రాజు, మునిఫల్లి ఫణిత, దామెర శ్రీలత రెడ్డి, కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు శ్రావణ్ నాయక్, మాజీ కార్పొరేటర్ ఆర్ష మల్లేశం, కాంగ్రెస్ నాయకులు మీసాల శంకర్, అనంతుల రమేష్, బట్టు వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# మడుపల్లిలో లో నూతన సబ్ స్టేషన్ ఏర్పాటు...



**-డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సహకారంతో...**
**-కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కృషితో...**

**మధిర అక్టోబర్25(మనవార్త)**మధిర మున్సిపాలిటీ మడుపల్లి గ్రామంలో నూతనంగా మంజూరు అయిన 33 బై 11 కేవీ సబ్ స్టేషన్ మూడు కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయబోతున్నారు. ఈరోజు సబ్ స్టేషన్ ఏర్పాటు కొరకు స్థలాన్ని పరిశీలించిన జిల్లా అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారు మధిర టౌన్ ఏఈ అనిల్ కుమార్ గారు. మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వంగర ఘటనపై సమగ్ర దర్యాప్తుకు ఆదేశించాం...

**-ఇన్చార్జి ప్రణవ్...**

**జమ్మికుంట/హుజూరాబాద్, అక్టోబర్ 25( మన వార్త ప్రతినిధి):**భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలో హుజురాబాద్ మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన శ్రీ వర్షిత అనే బాలిక ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమని,దీనిపై ఇప్పటికే రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విచారణకు ఆదేశించారని,నివేదిక రాగానే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతి తెలియజేశారు.బాలిక మృతదేహాన్ని అడ్డుపెట్టుకొని కౌశిక్ రెడ్డి చేసిన ధర్నా చూస్తే సభ్య సమాజం తలదించుకునేలా ఉందని,పాప చనిపోయి పుట్టెడు దుఃఖంలో తల్లిదండ్రులు ఉంటే దీన్ని కౌశిక్ రెడ్డి అదునుగాతీసుకొని పోస్ట్ మార్టం అయిన తర్వాత బాలిక మృతదేహాన్ని అంబేద్కర్ చౌరస్తాలో పెట్టి ధర్నా చేయడం నీచమైన రాజకీయమని,అప్పుడు ఓట్ల కోసం సెంటిమెంట్ వాడుకున్నాడని,ఇప్పుడు శవరాజకీయాలను కౌశిక్ రెడ్డి ప్రోత్సహిస్తున్నాడని ఇది సిగ్గు చేటని అన్నారు.కౌశిక్ రెడ్డి లాంటి దౌర్భాగ్యపు ఎమ్మెల్యే ను దేశంలో ఇంతవరకు చూడలేదని అన్నారు.కౌశిక్ రెడ్డికి అంతలా సహాయం చేయాలి అనుకుంటే నేరుగా అధికారులతో మాట్లాడి సహాయం చేయాలి కానీ ఇలాంటి చిల్లర రాజకీయాలు చేయడం మంచిదికాదని అన్నారు.ఓటు చోరీ జరిగిందని ఆరోపించిన కౌశిక్ రెడ్డికి ఎన్నికల సంఘం గట్టిగా బుద్ధి చెప్పిందని,చెంప చెల్లుమనేలా సమాధానం ఇచ్చిందని ఇప్పటికైనా కౌశిక్ రెడ్డి బుద్ధి మార్చుకోవాలని కోరారు.ఎన్నికల సంఘం గతంలో బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఇదే ఓట్లు ఆ అపార్ట్మెంట్ లో ఉన్నాయని సమాధానం ఇవ్వగా బిఆర్ఎస్ నాయకులు తెల్లమొహం వేశారని అన్నారు.




# ఎస్.ఐ.ఆర్ జాబితా పకడ్బందిగా సిద్ధం చేయాలి

**-రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి...**
**-స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ పై అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన సీఈఓ...**
**-హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్...**

**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్-25,( మన వార్త ప్రతినిధి)** ఎస్.ఐ.ఆర్ ఓటర్ జాబితా పకడ్బందిగా సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్)పై అన్ని జిల్లాల కలెక్టర్లతో హైదరాబాద్ నుంచి రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శనివారం సమీక్ష నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ 2002 లో చేసిన ఎస్.ఐ.ఆర్ తో 2025 స్పెషల్ సమ్మరీ రివిజన్ ఓటర్ జాబితా మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఎస్.ఐ.ఆర్ నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్ డేటా ను 2025 ఎస్.ఎస్.ఆర్ డేటా తో కంపేర్ చేసుకోవాలని, 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందన్నారు.ఎస్.ఐ.ఆర్ జాబితా రూప కల్పన అధికారికంగా ప్రారంభం కాగానే అవసరమైన మేర ఎన్యుమరేటరీ ఫారాలను అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ప్రింట్ చేసుకొని సంబంధిత పోలింగ్ బూత్ లకు పంపిణీ చేయాలన్నారు. ప్రతి ఇంటికి రెండు ఫారాల చొప్పున బి.ఎల్.ఓ దగ్గర అందుబాటులో పెట్టాలని ఆదేశించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రిటర్నింగ్ అధికారి, ఏఈఆర్ఓ, డిప్యూటీ తహసిల్దారులు, బి.ఎల్.ఓ సూపర్వైజర్లతో రెగ్యులర్గా సమావేశాలు నిర్వహించాలని, ప్రతిరోజు లక్ష్యాలను నిర్దేశించుకోని ఎస్.ఐ.ఆర్ చేపట్టేలా కార్యాచరణ తయారు చేయాలని తెలిపారు.ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ సూచనలు ప్రకారం ఎస్.ఐ.ఆర్ పకడ్బందీగా తయారు చేసేందుకు చర్యలు చేపడతామని తెలిపారు.ఈ సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, తహసీల్దార్లు మహేష్ కుమార్, విజయ ప్రకాశ్ రావు, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, ఎలక్షన్ సెక్షన్ అధికారి రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.




# దివ్యాంగుల పెట్రోల్ బంక్ భేష్ ఉపాధి కల్పించడం అభినందనీయం

**-ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్....**

**రాజన్న సిరిసిల్ల అక్టోబర్ 25 ( మన వార్త ప్రతినిధి )**జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో దివ్యాంగులకు ఉపాధి కల్పించేందుకు పెట్రోల్ బంకు ఏర్పాటు చేయడం అభినందనీయమని ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ కొనియాడారు.జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఇన్చార్జి కలెక్టర్ ను పలువురు దివ్యాంగులు శనివారం కలిసి పుష్పగుచ్చం అందజేశారు. తమకు జిల్లా అధికార యంత్రం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పెట్రోల్ బంకులో ఉపాధి లభిస్తుందని ఇంచార్జి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. పెట్రోల్ బంక్ ఎక్కడ ఉందని? ఎంత మందికి ఉపాధి లభిస్తుందని ఇంచార్జి కలెక్టర్ ఆరా తీశారు.



# కళాశాలల, పాఠశాల సమయానికి అనుకూలంగా బస్సులు నడపాలి అన్ని గ్రామాలకు బస్సులు నడపాలి



**చేవెళ్ల :అక్టోబర్ 25 (మన వార్త ప్రతినిధి)**చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో కందవాడ, పలుగుట్ట , నారాయణదాసుగూడ వార్డుకు గత నెల రోజులుగా బస్సు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్ మాట్లాడుతూ వికారాబాద్ కంట్రోలర్ నీ అడిగితే అవును నెల రోజుల నుంచి బస్సు రావడం లేదని అన్నారు. వికారాబాద్ డిపో మేనేజర్ కాల్ చేస్తే స్విచ్ ఆఫ్ వస్తుంది. ఈ సమస్యని పరిష్కరించాలని వికారాబాద్ డిపో మేనేజర్ కి పేర్కొన్నాము. లేని పక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ ను 50 వేల మెజార్టీతో గెలిపిస్తాం...

**-ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి...**
**-నవీన్ యాదవ్ కు మద్దతుగా ఉప ఎన్నికల ప్రచారంలో ఓయూ జేఏసీ...**

**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, అక్టోబర్ 25, మనవార్త.**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఓయూ జేఏసీ కొత్తపల్లి తిరుపతి మద్దతు ప్రకటించారు. హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద చలో జూబ్లీహిల్స్ నవీన్ యాదవ్ కు మద్దతుగా పోస్టులను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని అనేక సేవా కార్యక్రమాలు చేశారు 1500 మంది విద్యార్థులకు డీఎస్సీ కోచింగ్ ఉచితంగా ఇప్పించారు. అందులో 43 మంది టీచర్ ఉద్యోగాలు పొందారు. 2000 మంది ఆడబిడ్డలకు సీమంతం చేసి బేబీ కిట్లు పంపిణీ చేశారు, వందమందికి వివాహానికి తాళిబొట్లు పంపిణీ చేశారు, ప్రభుత్వ పాఠశాలలో బాత్ రూమ్ మౌలిక సదుపాయాలు కల్పించారు ఇలా అనేక కార్యక్రమాలు నవీన్ యాదవ్ చేపట్టారు. సోషల్ మీడియాలో నవీన్ యాదవ్ రౌడీ అంటూ అసత్య ప్రచారాలు జరుగుతున్నాయి. 2014 కు ముందు నవీన్ యాదవ్ పైన ఎలాంటి కేసులు లేవు బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కక్షపూరితంగా నవీన్ యాదవ్ పైన తప్పుడు కేసులు నమోదు చేశారు. జూబ్లీహిల్స్ ప్రజలకు ఓయూ జేఏసీ నాయకులుగా విజ్ఞప్తి చేస్తున్నాం నవంబర్ 11న కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ చేతి గుర్తుకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చాగంటి రాములు, జేఏసీ సెక్రెటరీ ముక్క రమేష్, జేఏసీ నాయకులు రాజేందర్, అరుణ్, కుమార్ చరణ్, ప్రణయ్, శీను, మహేష్, ప్రణయ్, సంతోష్, మహేందర్, రాంబాబు, పూర్ణచందర్, కుమార్ శ్రీనివాస్, రాజు, ప్రశాంత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# సిద్దార్థ డిగ్రీ కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం...




**మొయినాబాద్ అక్టోబర్ 25:మన వార్త ప్రతినిధి** మొయినాబాద్ మండల కేంద్రం లోని సిద్ధార్థ డిగ్రీ కళాశాలలో 10వ బ్యాచ్ గ్రాడ్యుయేషన్ డే నిర్వహించడం జరిగినది డిగ్రీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు డిగ్రీ పట్టాలను అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ కళాశాల ప్రిన్సిపాల్ పార్మటి ఆంజనేయులు మాట్లాడుతూ డిగ్రీ పట్టా పొందడానికి విద్యార్థులు ఏ విధాగా అయితే ముడు సంవత్సరాలు చదివి విజయం సాధించారో అదే విదంగా అనుకున్న లక్షాన్ని సాధించే విదంగా ప్రణాళిక బద్ధగా చదివి జీవితములో ఉన్నత స్థానములో స్థిరపడాలని అన్నారు జీవితంలో స్థిరపడి సమాజానికి ఉపయోగ పడే వ్యక్తులుగా ఉండాలని అన్నారు.డిగ్రీ పట్టాలు పొందిన విద్యార్థులు కళాశాల అధ్యాపకులు చూపిన మార్గంలో నడుచు కుంటూ అనుకున్న లక్ష్యాలను సాధించాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పార్మటి ఆంజనేయులు,కరెస్పాండెంట్ ఉమాకాంత్ డైరెక్టర్స్ లింగం,రామకృష్ణ అధ్యాపకులు మహేందర్,రవి,షీలా,ప్రసన్న,ప్రియాంక,నవనీత,మహేష్,గణేష్,ప్రవీణ్,తైసీన్,శ్రీలత పాల్గొన్నారు.

# తొలి గర్జన సభ త్వరలో...

**- మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య....**
**- వేములవాడలో రాష్ట్ర, జిల్లా మహిళా కమిటీల నియామకం....**

**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 25 ( మన వార్త ప్రతినిధి)**త్వరలో మున్నూరు కాపు పటేల్ సంఘం 'గర్జన' సభ నిర్వహించనున్నట్లు మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని మున్నూరు కాపు నిత్యాన్నదాన సత్రంలో శనివారం రాష్ట్ర, జిల్లా, పట్టణ మహిళా కమిటీలను ఆయన నియమించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షులుగా ద్వారక శ్రీదేవి, సెక్రెటరీగా ముప్పిడి సునందను నియమించారు. జిల్లా మహిళా సంఘం గౌరవ అధ్యక్షులుగా రామతీర్థపు మాధవి, జిల్లా అడ్వైజర్ కమిటీ చైర్మన్గా నామాల ఉమ జిల్లా అధ్యక్షురాలుగా కల్లూరి చందన, జిల్లా ఉపాధ్యక్షురాలుగా కొండ పావని ఎన్నికయ్యారు. అలాగే, పట్టణ గౌరవాధ్యక్షురాలుగా సగ్గు పద్మ, అధ్యక్షురాలుగా రామతీర్థపు రమ, ఉపాధ్యక్షులుగా గోలి రమలను నియమించారు. రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధికార ప్రతినిధిగా ముప్పిడి శ్రీనివాస్తో పాటు పట్టణ, జిల్లా కార్యవర్గాన్ని కూడా ఎన్నుకున్నారు.ఎన్నికైన వారికి రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య నియామక పత్రాలు అందజేసి సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... మహిళలు రాజకీయంగా బలోపేతం కావాలని, 33 శాతం మహిళా రిజర్వేషన్ సాధించుటకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. రానున్న స్థానిక ఎన్నికల్లో మున్నూరు కాపు మహిళలు ముందుండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు పట్టణ అధ్యక్షులు ఇప్పపూల అజయ్, జిల్లా యూత్ అధ్యక్షులు మారం కుమార్, గౌరవ అధ్యక్షులు నామాల పోశెట్టి, వర్కింగ్ ప్రెసిడెంట్ కూరగాయల కొమరయ్యతో పాటు మహిళా ప్రతినిధులు, సంఘం నాయకులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు తిరుమల తిరుపతి ప్రసాదం అందజేసిన జడల వెంకటేష్



**వేములవాడ అక్టోబర్ 25 ( మన వార్త ప్రతినిధి)**శనివారం రోజున తెలంగాణ భవన్లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ను బిఆర్ఎస్ సోషల్ మీడియా నాయకుడు జడల వెంకటేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన ఇటీవల తిరుమల తిరుపతిలో స్వామివారి దర్శనం అనంతరం తెచ్చిన శ్రీ వెంకటేశ్వర స్వామివారి ప్రసాదాన్ని కేటీఆర్‌కు అందజేశారు. కేటీఆర్ ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థాన ప్రసాదం అందజేసినందుకు జడల వెంకటేష్‌కు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ శ్రేయస్సు, రాష్ట్ర అభివృద్ధి కోసం అందరం కలిసికట్టుగా పని చేయాలని ఆయన ఆకాంక్షించారు. జడల వెంకటేష్ మాట్లాడుతూ, కేటీఆర్ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోంది. స్వామివారి ఆశీస్సులతో బిఆర్ఎస్ మరింత బలపడాలని కోరుకుంటున్నాను అని తెలిపారు.

## మళ్లీ భారీగా పెరిగిన బంగారం ధరలు..



హైదరాబాద్ : అక్టోబర్ 25, 2025 : ఇటీవలి కాలంలో బంగారం ధర రోజూ పెరుగుతూ సరికొత్త రికార్డులను నమోదు చేసింది. ఈ క్రమంలోనే.. అంతర్జాతీయంగా బంగారం ఔన్స్ ధర తగ్గడంతో దేశీయంగా కూడా బంగారం ధర తగ్గుతూ వస్తోంది.. గత ఐదు రోజుల నుంచి తగ్గుతూ వచ్చిన బంగారం ధర మళ్లీ పెరిగింది.. శనివారం 24 క్యారెట్ల బంగారం పది గ్రాములపై రూ. 1,250 మేర ధర పెరిగింది. ఇటీవల రూ. 1.30 లక్షలు దాటిన బంగారం ధరలు ఇప్పుడు రూ. 1.24 లక్షలకు దిగొచ్చాయి. దీపావళి తర్వాత ధరల్లో ఊహించని మార్పులు కనిపిస్తున్నాయనుకున్న తరుణంలో మళ్లీ బంగారం ధరలు పెరగడం చర్చనీయాంశంగా మారింది. కాగా.. వెండి ధర శనివారం స్థిరంగా కొనసాగుతోంది. పలు వెబ్‌సైట్ల ఆధారంగా.. శనివారం (అక్టోబర్ 25 2025) దేశీయంగా బంగారం, వెండి రేట్లు ఈ కింది విధంగా ఉన్నాయి.. 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములు రూ. 1,250 పెరిగి.. రూ. 1,25,620 గా ఉంది 22 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాములు రూ. 1,150 పెరిగి.. రూ. 1,15,150 గా ఉంది.వెండి కిలో రూ. 1,55,000 లుగా ఉంది.తెలుగు రాష్ట్రాల్లో, ప్రధాన నగరాల్లో బంగారం ధరలు ఇలా.హైదరాబాద్‌లో : 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,25,620 ఉంటే.. 22 క్యారెట్ల 10గ్రాముల ధర రూ. 1,15,150 గా ఉంది.. కిలో వెండి ధర రూ. 1,70,000 లుగా ఉంది.విజయవాడ, విశాఖపట్నంలో : 24 క్యారెట్ల గోల్డ్ పది గ్రాముల ధర రూ. 1,25,620, 22 క్యారెట్ల ధర రూ. 1,15,150 గా ఉంది.. కిలో వెండి ధర రూ. 1,70,000లుగా ఉంది.ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రా ధర రూ. 1,25,770, 22 క్యారెట్లు రూ. 1,15,300 గా ఉంది. వెండి కిలో ధర రూ. 1,55,000లుగా ఉంది.ముంబైలో : 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ. 1,25,620, 22 క్యారెట్లు రూ. 1,15,150 గా ఉంది. వెండి కిలో ధర రూ. 1,55,000 లుగా ఉంది.చెన్నైలో : 24 క్యారెట్ల ధర రూ. 1,25,450, 22 క్యారెట్ల ధర రూ. 1,15,000 గా ఉంది. వెండి కిలో ధర రూ. 1,70,000లుగా ఉంది.కాగా.. బంగారం, వెండి ధరలు అన్ని నగరాల్లో ఒకే విధంగా ఉండవు. స్థానిక డిమాండ్, సరఫరా, అలాగే రాష్ట్ర పన్నులు, తదితర అంశాల ప్రకారం మారుతుంటాయి.. అందుకే అన్ని ప్రధాన నగరాల్లో కూడా ధరల్లో వ్యత్యాసాలు ఉంటాయి. ఒకవేళ మీకు బంగారం, వెండి ధరల లేటెస్ట్ అప్‌డేట్ గురించి తెలుసుకోవాలంటే ఈ మొబైల్ నెంబర్‌కు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు.

## ఐపీఓలో పెట్టుబడులకు బ్యాంకు రుణం





ముంబై:అక్టోబర్ 25, 2025 : తొలి పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీఓ), మలి విడత పబ్లిక్ ఆఫరింగ్ (ఎఫ్‌పీఓ) లేదా ఎంప్లాయీ స్టాక్ ఆప్షన్ ప్లాన్ (ఈఎసఓపీ) ద్వారా షేర్లను కొనుగోలు చేసేందుకు వ్యక్తుల (ఇండివిడ్యువల్స్)కు బ్యాంకులు రుణాలిచ్చేందుకు వీలుగా భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) ముసాయిదా నిబంధనలను శుక్రవారం జారీ చేసింది. అలాగే, భారత కంపెనీల వ్యూహాత్మక కొనుగోళ్లు, విలీనాలకు కూడా బ్యాంకులు నిధులు సమకూర్చేందుకూ అవసరమైన ముసాయిదా నిబంధనలను కూడా విడుదల చేసింది. హేతుబద్ధీకరించిన నిబంధనలను 2026 ఏప్రిల్ 1 నుంచి అమలు చేయాలని ఆర్‌బీఐ ప్రతిపాదించింది. తద్వారా వ్యక్తులు.. పబ్లిక్ ఇష్యూల్లో పెట్టుబడులు పెట్టేందుకు, కార్పొరేట్ కంపెనీలు ఇతర సంస్థల్లో వాటాలు కొనుగోలు చేసేందుకు అవసరమైన నిధుల సమీకరణకు అవకాశాలు పెరగనున్నాయి. ఈ ముసాయిదా మార్గదర్శకాలపై నవంబరు 21లోగా అభిప్రాయాలు తెలపాలని సంబంధిత వర్గాలను ఆర్‌బీఐ కోరింది. సబ్‌స్క్రిప్షన్ విలువలో 75్న రుణం: భారతీయ రిజర్వ్ బ్యాంక్ (కమర్షియల్ బ్యాంక్స్– క్యాపిటల్ మార్కెట్ ఎక్స్‌పోజర్) డైరెక్షన్స్, 2025' ప్రకారం.. ఐపీఓ, ఎఫ్‌పీఓ, ఈఎసఓపీలో భాగంగా షేర్ల కొనుగోలుకు బ్యాంకులు.. వ్యక్తికి రూ. 25 లక్షల వరకు రుణం మంజూరు చేయవచ్చు. ప్రస్తుతం ఈ పరిమితి రూ. 10 లక్షలుగా ఉంది. అయితే, పబ్లిక్ ఆఫరింగ్ లేదా ఈఎసఓపీ సబ్‌స్క్రిప్షన్ విలువలో బ్యాంకుల రుణ వాటా 75 శాతానికి మించకూడదని, మిగతా 25 శాతం రుణగ్రహీత సమకూర్చుకోవాలని ఆర్‌బీఐ స్పష్టం చేసింది. అలాగే, పబ్లిక్ ఆఫరింగ్స్, ఈఎసఓపీలో భాగంగా రుణగ్రహీతకు కేటాయించబడే షేర్లపై బ్యాంకులకు ధరావతు హక్కు కల్పించాలని, ఆ షేర్లను కేటాయించాక రుణగ్రహీత వాటిని బ్యాంకు వద్ద తనఖా పెట్టాల్సి ఉంటుదని తెలిపింది.

## డాక్టర్ రెడ్డీస్ ఊవరిష్ట లాభం రూ.1,437 కోట్లు





హైదరాబాద్ : అక్టోబర్ 25, 2025 : డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్.. సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసికంలో ప్రోత్సాహకర ఫలితాలను ప్రకటించింది. జూలై–సెప్టెంబరు త్రైమాసికానికి గాను కంపెనీ కన్సాలిడేటెడ్ నికర లాభం 14.5 శాతం వృద్ధి చెంది రూ. 1,437 కోట్లుగా నమోదైంది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో లాభం రూ. 1,255 కోట్లుగా ఉంది. సమీక్షా త్రైమాసికంలో మొత్తం రెవెన్యూ కూడా 9.8 శాతం వృద్ధితో రూ. 8,016 కోట్ల నుంచి రూ. 8,805 కోట్లకు చేరుకుంది. సెప్టెంబరు త్రైమాసికంలో బ్రాండెడ్ మార్కెట్లలో పనితీరు మెరుగ్గా ఉండటంతో పాటు నికోటిన్ రీప్లేసమెంట్ థెరపీ (ఎన్‌ఆర్‌టీ) విభాగం నిలకడగా కొనసాగటం కలిసి వచ్చిందని డాక్టర్ రెడ్డీస్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ (సీఎఫఓ) ఎంవీ నరసింహం అన్నారు. అమెరికా ఆదాయాల్లో 13్న క్షీణత: సెప్టెంబరు త్రైమాసికంలో అమెరికా మార్కెట్ నుంచి ఆదాయాలు 13 శాతం తగ్గినట్లు డాక్టర్ రెడ్డీస్ వెల్లడించింది. ఈ కాలంలో అమెరికా ఆదాయాలు రూ. 3,728 కోట్ల నుంచి రూ. 3,241 కోట్లకు తగ్గినట్లు పేర్కొంది. లెనాలీడొమైడ్ సహా కొన్ని కీలక ఉత్పత్తుల ధరలు గణనీయంగా తగ్గటమే ఇందుకు కారణమని తెలిపింది. అయితే కొత్త ఉత్పత్తుల విడుదల పెరగటం, విదేశీ మారక ఆదాయం సానుకూలంగా ఉండటం కొంత కలిసివచ్చిందని పేర్కొంది. యూరప్, భారత్ ఆదాయాల్లో వృద్ధి: ఎన్‌ఆర్‌టీ పోర్టుఫోలియో కొనుగోలుతో యూరప్ మార్కెట్ల నుంచి ఆదాయాలు ఏకంగా 138 శాతం వృద్ధితో రూ. 577 కోట్ల నుంచి రూ. 1,376 కోట్లకు చేరుకున్నట్లు సీఎపఓ నరసింహం తెలిపారు. భారత మార్కెట్ ఆదాయాలు కూడా 13 శాతం వృద్ధితో రూ. 1,397 కోట్ల నుంచి రూ. 1,578 కోట్లకు పెరిగినట్లు పేర్కొన్నారు. వర్ధమాన మార్కెట్ల ఆదాయాలు కూడా రూ. 1,455 కోట్ల నుంచి రూ. 1,654 కోట్లకు పెరిగాయి. కాగా కంపెనీ వద్ద రూ. 2,750 కోట్ల మిగులు నిధులు ఉన్నాయని పేర్కొంది. అలాగే కొనుగోళ్లు, లైసెన్సింగ్ ఒప్పందాలపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించనున్నట్లు తెలిపింది. ఫార్మాపై అమెరికా సుంకాల ప్రభావం ప్రస్తుతానికైతే ఏమాత్రం లేదని సీఈఓ ఎరెజ్ ఇజ్రాయెలీ అన్నారు. అంతేకాకుండా సుంకాలకు సంబంధించి ఎలాంటి మార్గదర్శకాలు కూడా అందుకోలేదని ఆయన పేర్కొన్నారు. అయితే బయోలాజిక్స్‌పై ఈ ప్రభా వం ఎంత ఉంటుందనే విషయాన్ని మాత్రం పరిశీలించాల్సి ఉంటుందని ఇజ్రాయెలీ తెలిపారు. కాగా వచ్చే ఏడాది పేటెంట్ గడువు తీరనున్న మధుమేహం, ఊబకాయం చికిత్స లో వినియోగించే సెమాగ్లూటైడ్ ఔషధాన్ని భారత్ సహా పలు మార్కెట్లలోకి విడుదల చేయనున్నట్లు ఆయన చెప్పారు.

## వెండిని తాకట్టు పెట్టి లోన్ తీసుకోవచ్చా?



హైదరాబాద్ : అక్టోబర్ 25, 2025 : గత కొంతకాలంగా బంగారం, వెండి ధరలు భారీగా పెరుగుతున్నాయి. అయితే ఫ్యూచర్ లో బంగారం కంటే వెండికి ఎక్కువ డిమాండ్ ఉంటుందని వెండిలో పెట్టుబడులు పెట్టడం లాభదాయకం అని నిపుణులు కూడా సూచిస్తున్నారు. దీంతో వెండి గురించి పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఇకపై వెండిని తాకట్టు పెట్టి కూడా లోన్ తీసుకునేవిధంగా బ్యాంకులు నిర్ణయం తీసుకోనున్నట్టు మార్కెట్ వర్గాల్లో టాక్. దీని గురించి మరిన్ని వివరాల్లోకి వెళ్తే.. బంగారంతో పాటు వెండికి కూడా మార్కెట్ లో డిమాండ్ పెరుగుతోంది. ఆభరణాలతోపాటు పలు ఇండస్ట్రీల్లో కూడా వెండి వాడకం పెరుగుతుండడంతో ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా వెండి కొరత కూడా కనిపిస్తోంది. గడిచిన ఫెస్టివల్ సీజన్ లో కూడా బంగారంతోపాటు చాలామంది వెండి ఆభరణాలు, పూజా సామాగ్రి, ఇతర వెండి వస్తువులను బాగానే కొనుగోలు చేశారు. బంగారం ధర మితిమీరి పెరగడంతో జనం ఇప్పుడు వెండిని ఆల్టర్నేటివ్ గా చూస్తున్నారు. ఈ క్రమంలో ఫ్యూచర్ లో వెండి కూడా బంగారంలాగా ఒక స్థిరమైన సంపదగా మారే అవకాశం కనిపిస్తుంది. బ్యాంకులు కూడా ఇకపై వెండిపై లోన్స్ ఇస్తాయంటున్నారు. ఇటీవలి కాలంలో దేశంలో వెండి దిగుమతులు పెరిగాయి. ప్రభుత్వంతో పాటు పలు భారతీయ పరిశ్రమలు కూడా వెండిని కొనుగోలు చేస్తున్నాయి. సోలార్ విద్యుత్ ప్యానెల్స్, ఎలక్ట్రిక్ వాహనాలు, 5జీ కమ్యూనికేషన్ పరికరాలు, ఎలక్ట్రానిక్ భాగాలు వంటి రంగాల్లో వెండిని విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. ఈ రంగాల్లో పెరిగిన అవసరాల కారణంగా, అంతర్జాతీయ మార్కెట్లతో పోలిస్తే భారతదేశంలో వెండి ధరలు మరింత పెరిగిపోయాయి. అందుకే ప్రస్తుతం బంగారం లాగానే వెండికి కూడా స్థిరమైన సంపదగా స్థానం దక్కుతోంది. ఇది పెట్టుబడిదారులకు మరింత నమ్మకాన్ని కలిగిస్తూ, వెండిలో పెట్టుబడి పెట్టే అవకాశాలను విస్తరిస్తోంది. ఇప్పటివరకు బంగారు ఆభరణాలపై మాత్రమే బ్యాంకులు రుణాలు మంజూరు చేసేవి. కానీ త్వరలో వెండి ఆభరణాలను కూడా తాకట్టు పెట్టి రుణం పొందే అవకాశం అందుబాటులోకి రానుంది అని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఆర్ బీఐ (%=దీ×%) విడుదల చేసిన కొత్త మార్గదర్శకాల ప్రకారం.. 2026 ఏప్రిల్ 1 నుంచి వెండి ఆధారిత రుణాలు దేశవ్యాప్తంగా అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. వెండి విలువను బట్టి లోన్ లిమిట్ నిర్ణయిస్తారు. కేవలం ఆభరణాలు, నగలు, నాణేలపైనే లోన్స్ తీసుకునే అవకాశం ఉంటుంది. వెండి బార్లు లేదా సిల్వర్ ఈటీఎఫ్‌లు తాకట్టు పెట్టి రుణం పొందడం సాధ్యం కాదు.

# శరీరంలో హార్మోన్ల అసమతుల్యత సంభవిస్తుందా..



శరీరం అన్ని విధులలో హార్మోన్లు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. జీవితం, జీవనశైలిని మెరుగుపరచడంలో హార్మోన్లు చాలా సహాయపడతాయి. కానీ బిజీగా, తీవ్రమైన జీవితంలో, మానసిక లేదా భావోద్వేగ సమస్యల కారణంగా, హార్మోన్ల అసమతుల్యత ఏర్పడుతుంది.అంతే కాకుండా పరిస్థితులు, పర్యావరణం కూడా హార్మోన్లను ప్రభావితం చేస్తుంది. ఇది మానసిక మార్పుల వంటి సమస్యలకు దారితీస్తుంది. ఆధునిక శాస్త్రం శరీరంలో వివిధ విధులను నిర్వర్తించే 50 కంటే ఎక్కువ రకాల హార్మోన్లను గుర్తించింది. ఈ హార్మోన్ల స్థాయి ఎక్కువగా పెరిగినప్పుడు లేదా తగ్గినప్పుడు, హార్మోన్ల అసమతుల్యత లక్షణాలు కనిపించడం ప్రారంభిస్తాయి. ఫిట్‌నెస్ గురు, సంపూర్ణ నిపుణుడు మిక్కీ మెహతా హార్మోన్ల అసమతుల్యత దశలు, దాని లక్షణాలు, తలెత్తే సమస్యను తగ్గించే మార్గాలను తెలియజేస్తున్నారు. కౌమారదశ, గర్భధారణ, పెరి-మెనోపాజ్ లేదా మెనోపాజ్ సమయంలో హార్మోన్ల అసమతుల్యత సర్వసాధారణం. కాలక్రమేణా ఈ అసమతుల్యత అనేక ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుంది. హార్మోన్ల అసమతుల్యత లక్షణాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం. యుక్తవయస్సులో సాధారణంగా శరీరంలో హార్మోన్ల అసమతుల్యత కారణంగా ముఖం పై మొటిమలు ఏర్పడతాయి. ఈ సమస్యకు ఇది మొదటి సంకేతం. అలాగే చిరాకు, మూడ్ బ్యాడ్, ఏకాగ్రత లేకపోవడం, అలసట వంటి లక్షణాలు కనిపిస్తాయి. హార్మోన్ల అసమతుల్యతను నిర్లక్ష్యం చేయడం వల్ల మహిళల్లో పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ డిజార్డర్, ఇతర వ్యాధులకు దారితీయవచ్చు. పెరి-మెనోపాజ్ లేదా మెనోపాజ్ సమయంలో మహిళలు వేగంగా బరువు తగ్గడం లేదా పెరగడం వంటి సమస్యను ఎదుర్కొంటారు. దీనితో పాటు నెమ్మదిగా గుండె కొట్టుకోవడం, అలసట, అధిక చెమట, చేతులు జలదరింపు, థైరాయిడ్ గ్రంధి పనిచేయకపోవడం, కొలెస్ట్రాల్ పెరుగుదల వంటి లక్షణాలు కూడా కనిపిస్తాయి. ఈ లక్షణాలతో పాటు, ఆందోళన, నిరాశ కూడా సంభవిస్తాయి. శరీరంలో హార్మోన్ల అసమతుల్యత కారణంగా ప్రతి వ్యక్తి వివిధ సమస్యలను ఎదుర్కోవలసి ఉంటుంది. ఈ అసమతుల్యత జీవక్రియ కార్యకలాపాలను ప్రభావితం చేస్తుంది. హైపోథైరాయిడిజమ్‌కు కారణమవుతుంది. అంతే కాకుండా మధుమేహం కూడా రావచ్చు. శరీరంలోని జీవక్రియ రేటు మందగించడం, కొవ్వు సులభంగా శక్తిగా మారకపోవడం వల్ల శరీరంలో హార్మోన్ల అసమతుల్యత కారణంగా ఊబకాయం ఏర్పడుతుంది. దీని వల్ల కొవ్వు పేరుకుపోయి బరువు పెరుగుతుంది. ఇది ఊబకాయం సమస్యను సృష్టిస్తుంది.

# ఏ సమయంలో ఆహారం తినాలి ?



మనం ఆరోగ్యంగా ఉండాలంటే సరైన సమయంలో ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. మనం ఏ సమయంలో ఎలాంటి ఆహారం తీసుకున్నా దాని ప్రభావం మన ఆరోగ్యం పై ఎక్కువగా కనిపిస్తుంది.ముఖ్యంగా సమ్మర్ సీజన్‌లో ఆహారం విషయంలో ఎక్కువ జాగ్రత్తలు తీసుకోవాలి. ఈ సీజన్‌లో డీహైడ్రేషన్, జీర్ణక్రియకు సంబంధించిన సమస్యలు ఉండవచ్చు. అందుకే ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం. వేసవిలో ప్రజలు తమ భోజన సమయాల విషయంలో చాలా అజాగ్రత్తగా ఉంటారని వైద్యనిపుణులు చెబుతున్నారు. చాలా మంది ఏ సమయంలోనైనా ఆకలిగా అనిపించినప్పుడు ఆహారం తీసుకుంటారు. అలాంటప్పుడు ఉష్ణోగ్రత పెరిగేకొద్దీ, వారు అనేక రకాల జీర్ణ సమస్యలను ఎదుర్కోవడం ప్రారంభిస్తారు.ఏ సమయంలో తినాలి.. వేసవిలో మీరు అల్పాహారం, భోజనం, రాత్రి భోజనాల సమయాన్ని నిర్ణయించుకోవాలని వైద్యనిపుణులు చెబుతున్నారు. అన్నింటిలో మొదటిది, మీరు ఉదయం నిద్రలేచిన 2 గంటలలోపు అల్పాహారం తీసుకోవాలి. దీని అర్థం మీరు 10-11 గంటల వరకు అల్పాహారం తీసుకోవాలని కూడా కాదు. మీరు మీ అల్పాహారాన్ని 8 గంటలకు ముగించడానికి ప్రయత్నించాలి.తేడా ఏమిటి.. నిపుణుల అభిప్రాయం ప్రకారం అల్పాహారం, భోజనం తర్వాత 5 గంటల విరామం అవసరం. కాబట్టి మీరు మధ్యానం 1 గంటలోపు భోజనం చేయాలి. మధ్యాహ్న భోజనం ఆలస్యం చేయడం వల్ల శరీరంలో గ్లూకోజ్ లోపం ఏర్పడుతుంది. ఇది అలసట, బలహీనతను కలిగిస్తుంది. కాబట్టి సరైన సమయానికి భోజనం చేయడం చాలా ముఖ్యం. రాత్రి భోజనం, నిద్ర సమయం మధ్య 3 గంటల గ్యాప్ ఉండాలి. కాబట్టి మీరు మీ రాత్రి భోజనం 8 గంటలకు చేయాలి. రాత్రి భోజనం చేశాక అర్ధరాత్రి వరకు మెలకువగా ఉండకూడదు. నిపుణుల అభిప్రాయం ప్రకారం వేసవి కాలంలో వీలైనంత ఎక్కువగా హైడ్రేటెడ్‌గా ఉండండి. దీని వల్ల వేసవిలో శరీరంలో నీటి కొరత ఉండదు. దీనివల్ల వాంతులు, వికారం సమస్య ఉండదు. అలాగే హైడ్రేటింగ్ పండ్లను మీ ఆహారంలో చేర్చుకోవాలని నిపుణులు అంటున్నారు.

# పార్కు కబ్జాపై హైడ్రాకు ఫిర్యాదు

**పార్కు చుట్టూ ఫెన్సింగ్ వేసిన హైడ్రా అధికారులు...**



**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, అక్టోబర్ 25 మన వార్త :** అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోని 133వ డివిజన్ మచ్చ బొల్లారం ప్రాంతంలో ఉన్న పార్కు భూమిని హైడ్రా అధికారులు కాపాడారు. సమాచారం ప్రకారం, సర్వే నంబరు 164లోని శ్రీ సాయి సూర్య ఫేజ్-2 కాలనీలో సుమారు 520 గజాల స్థలాన్ని 1972లో వేసిన లేఅవుట్‌లో పార్కు కోసం కేటాయించారు. అయితే ఇటీవల కొందరు వ్యక్తులు ఆ స్థలాన్ని ఆక్రమించేందుకు యత్నించడంతో స్థానికులు ఆందోళన చెందారు. శ్రీ సాయి సూర్యకాలనీ నివాసితులు గురువారం సాయంత్రం హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్ కి ఫిర్యాదు చేయగా, ఆయన ఆదేశాల మేరకు శుక్రవారం హైడ్రా అధికారులు సంబంధిత మున్సిపల్, రెవెన్యూ, పోలీస్ విభాగాల సిబ్బందితో కలిసి స్థలాన్ని పరిశీలించారు. తదుపరి చర్యగా శనివారం ఉదయం హైడ్రా అధికారులు పార్కు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. దీంతో స్థానికులు ఆనందోత్సాహాలతో సంబరాలు జరిపారు.నివాసితులు మాట్లాడుతూ.దశాబ్దాలుగా పార్కు అభివృద్ధిని అడ్డుకున్న వారి చెర నుండి భూమిని విడిపించిన హైడ్రా అధికారులకు కృతజ్ఞతలు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజల పక్షాన నిలబడ్డది అని పేర్కొన్నారు.



## కంభంపాటి శ్రీ నివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించిన దీపావళి క్రాకర్స్ యూనియన్..



**-ఆర్థిక సహాయం అందజేసిన దీపావళి క్రాకర్స్ యూనియన్..**

**జమ్మికుంట, అక్టోబర్ 25 (మన వార్త )** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని దీపావళి క్రాకర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఇటీవల మృతి చెందిన కంభంపాటి శ్రీనివాస్ కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. సంఘీభావంగా ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా యూనియన్ వారు మాట్లాడుతూ బోల్ల కార్తీక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో క్రాకర్స్ యూనియన్ తరపున శ్రీనివాస్ కుటుంబానికి పది వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని అన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. యూనియన్ సభ్యులు మృతుని కుటుంబానికి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో, యూనియన్ సభ్యులు బోల్ల కార్తీక్, కొమురవెల్లి శివకుమార్, తడిగొప్పుల శ్రీనివాస్, గడ్డం దీక్షిత్, చొక్కారపు అఖిలేష్, దొడ్డే రమేష్, గుల్లి రఘు, దేవునూరి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## జనావాసం లోని వైన్స్ షాపులను తరలించాలి...


-మహిళలు,విద్యార్థులు భయాందోళన...

-అంబేద్కర్,గాంధీ విగ్రహాల ముంగిట మద్యం దుకాణాలా...




**జమ్మికుంట, అక్టోబర్ 25( మన వార్త ప్రతినిధి):**జనావాసాల మధ్య ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న వైన్ షాపులను తొలగించాలని ప్రజలు,మహిళలు డిమాండ్ చేస్తున్నారు.పట్టణంలోని అంబేద్కర్, గాంధీ చౌరస్తా వద్ద జనావాసం లో నడుస్తున్న వైన్ షాపులను తరలించాలి కోరుతున్నారు. వీటి సమీపంలో రైల్వే స్టేషన్ ,రిక్వెస్ట్ బస్టాప్ ఉండటంవలన ప్రయాణికులకు మహిళలకు,విద్యార్థులకు బయపడుతున్నారు.మద్యం తాగి మందుబాబులు గుంపులు గుంపులుగా ఏర్పడటం,మత్తులో వింత చేష్టలు చేస్తూ విరంగం సృష్టిస్తున్నారని, గుడవలు జరుగుతున్నాయని ఆవేదన చెందుతున్నారు.జనావాసాల మధ్య,గృహ నివాసాల వద్ద వైన్స్ దుకాణాలు,సిట్టింగ్ లతో దుర్వాసన వస్తుందని సమీప గృహ నివాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.జనావాసాల మధ్య ప్రజలకు ఇబ్బందులు కలిగించేలా నడుస్తున్న వైన్ షాపులను తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు.అంబేద్కర్, గాంధీ మహాత్ముల విగ్రహాల ముంగిట మద్యం దుకాణాల ద్వారా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయని వాటిని తొలగించాలని గతంలో పలువురు నాయకులు సంతకాల సేకరణ ద్వారా ప్రజా అభిప్రాయాలను సేకరించి జిల్లా కలెక్టరు కు సమర్పించారు.అయినా చర్యలు తీసుకోలే,మద్యం అమ్మకం దరులపై వున్న ప్రేమ జనం పైన లేదని,అధికారులు కండ్లు లేని కాబోదుల్లా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మద్యం దుకాణాలకు అనుమతులు ఇచ్చి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.స్థానిక అధికారులకు తెలిసిన నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇటీవల మద్యం షాపులకు టెండర్లు పిలిచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ నెల 27 న లాటరీ ద్వారా మద్యం షాపులను కేటాయించనున్నారు.ఈ నేపథ్యంతో జనాలకు ఇబ్బంది కలిగిస్తూ జనావాసాల మధ్య ఉన్న మద్యం షాపులకు అనుమతులు ఇవ్వద్దని,ప్రజలకు ఇబ్బందులు తలెత్తే వైన్ షాపులను తొలగించాలని ఉన్నతాధికారులను కోరుతున్నారు.

# ఈ ఆహార పదార్థాలతో హీట్ స్ట్రోక్ నుంచి తప్పించుకోవచ్చు..



ఢిల్లీతో సహా భారతదేశంలోని చాలా ప్రాంతాల్లో ఉష్ణోగ్రత 46-47 డిగ్రీలకు చేరుకుంది. ఇలాంటి సమయంలో శరీరం చల్లగా హైడ్రేటెడ్ గా ఉండాలంటే ఆహారం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. CDC ప్రకారం ఒకరు హీట్ స్ట్రోక్‌కు గురైనప్పుడు, శరీర ఉష్ణోగ్రత వేగంగా పెరుగుతుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం ఎలక్ట్రోలైట్స్, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండే ఆహారాన్ని తినడం శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడంలో సహాయపడుతుంది. వేసవిలో కొన్ని ఆహారపదార్థాలు తినడం ద్వారా శరీర ఉష్ణోగ్రతను అదుపులో ఉంచుకోవచ్చని వైద్యనిపుణులు చెబుతున్నారు. పెరుగు, పుచ్చకాయ వంటి అనేక ఆహార పదార్థాలు మంచి హైడ్రేషన్ స్థాయిని కలిగి ఉంటాయి. అంతే కాదు వీటిలో పోషకాలు కూడా పుష్కలంగా ఉంటాయి. పుచ్చకాయ..పిల్లల నుండి పెద్దల వరకు అందరికీ ఇష్టమైన పుచ్చకాయలో 90% కంటే ఎక్కువ నీరు ఉంటుంది. శరీరంలో నీటి స్థాయిని పెంచేందుకు దీన్ని తినవచ్చు. పుచ్చకాయలో పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలు ఉన్నాయి. సహజంగా తీపి పుచ్చకాయ వేసవిలో మనల్ని ఎనర్జిటిక్‌గా ఉంచుతుంది. పుచ్చకాయను కోసి తినడమే కాకుండా, మీరు దాని నుండి రిఫ్రెష్ డ్రింక్ కూడా తయారు చేసుకోవచ్చు. అలాగే నిమ్మ, పుదీనా వంటి కూలింగ్ ఏజెంట్లను డ్రింక్ లో చేర్చి ఆరోగ్యంగా ఉండండి.దోసకాయ.. సాధారణంగా సలాడ్‌లో తినే దోసకాయలో 95 శాతం నీరు ఉంటుంది. మీరు పుదీనా పానీయం, దాని సలాడ్, పిప్పరమింట్ టీ, ఇతర వస్తువులను కూడా తయారు చేసి తినవచ్చు.పచ్చని ఆకుకూరలు.. కూరగాయలు మన ఆరోగ్యానికి దివ్యౌషధంలా పనిచేస్తాయి. వీటిలో విటమిన్ ఎ, సి, ఐరన్, కాల్షియం వంటి పోషకాలు, విటమిన్లు పుష్కలంగా ఉన్నాయి. ఇది తక్కువ కేలరీల ఆహారం, శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడంలో ఇది సహాయపడుతుంది. బచ్చలికూర, ఇతర ఆకుకూరలు తినడం ద్వారా వేసవి కాలంలో ఆరోగ్యంగా ఉండవచ్చు.

# 'కాంతార: చాప్టర్ 1'పై అల్లు అర్జున్ 'మైండ్ బ్లోయింగ్' రివ్యూ!




హైదరాబాద్, అక్టోబర్ 25, 2025:భారతీయ చలనచిత్ర పరిశ్రమలో సంచలనం సృష్టిస్తున్న చిత్రాలలో ఒకటైన లిలి'కాంతార: చాప్టర్ 1'లిలిపై ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తన ప్రశంసల వర్షం కురిపించారు. రిషబ్ శెట్టి రచించి, దర్శకత్వం వహించి, నటించిన ఈ కన్నడ చిత్రంపై అల్లు అర్జున్ అద్భుతమైన రివ్యూ ఇచ్చారు. "నిన్న రాత్రి చూశాను. వావ్, ఎంతటి మైండ్-బ్లోయింగ్ సినిమా! ఆ సినిమా చూస్తున్నంత సేపు నేను ఒక ట్రాన్స్‌లో ఉన్నాను," అంటూ అల్లు అర్జున్ తన సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేశారు. ఈ చిత్రం అందించిన విజువల్స్, భావోద్వేగాలు తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని తెలిపారు.ముఖ్యంగా, ఈ సినిమాకు సంబంధించి దర్శకుడు, నటుడు రిషబ్ శెట్టి ప్రదర్శించిన బహుముఖ ప్రతిభను అల్లు అర్జున్ ప్రత్యేకంగా అభినందించారు. ఒకే వ్యక్తి రచయితగా, దర్శకుడిగా, నటుడిగా మూడు పాత్రలలో అద్భుతంగా రాణించడాన్ని ప్రస్తావిస్తూ, "రచయితగా, దర్శకుడిగా, నటుడిగా వన్-మ్యాన్ షో చేసినందుకు రిషబ్ శెట్టి గారికి హృదయపూర్వక అభినందనలు. ఆయన ప్రతి కళలోనూ రాణించారు," అని కొనియాడారు. సినిమాలోని రిషబ్ శెట్టి నటన, ఆయన విజన్, సినిమాను తీర్చిదిద్దిన విధానం తనను ఎంతగానో ప్రభావితం చేశాయని ఆయన పేర్కొన్నారు. రిషబ్ శెట్టితో పాటు, చిత్ర బృందంలోని ఇతర నటీనటులైన రుక్మిణి వసంత, జయరామ్, గుల్షన్ దేవయ్య తదితరుల నటన కూడా అద్భుతంగా ఉందని అల్లు అర్జున్ తెలిపారు. సాంకేతిక నిపుణుల పనితీరును ప్రశంసిస్తూ, ముఖ్యంగా సంగీత దర్శకుడు బి. అజనీష్ లోక్‌నాథ్ మరియు సినిమాటోగ్రాఫర్ అరవింద్ ఎస్. కశ్యప్ల కృషిని ప్రత్యేకంగా మెచ్చుకున్నారు. ఈ సాంకేతిక అంశాలు సినిమా అనుభూతిని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాయని, కథకు ప్రాణం పోశాయని ఆయన వివరించారు.చివరిగా, అల్లు అర్జున్ నిర్మాత విజయ్ కిరగందూర్ మరియు హొంబలే ఫిలింస్ బృందానికి పెద్ద అభినందనలు తెలిపారు. "నిజాయితీగా చెప్పాలంటే, ఈ అనుభవాన్ని వర్ణించడానికి మాటలు చాలవు. చాలా ప్రేమ, ఆరాధన మరియు గౌరవం" అంటూ అల్లు అర్జున్ తన సందేశాన్ని ముగించారు. ప్రభాస్ మరియు యష్ వంటి స్టార్ హీరోల నుండి ఇప్పటికే ప్రశంసలు అందుకున్న 'కాంతార: చాప్టర్ 1'కు, ఇప్పుడు అల్లు అర్జున్ రివ్యూతో దేశవ్యాప్తంగా మరింత గుర్తింపు లభించింది.

# కూతురు 'దువా'ను పరిచయం చేసిన దీపికా-రణ్‌వీర్




హైదరాబాద్, అక్టోబర్ 25, 2025:బాలీవుడ్ స్టార్ కపుల్ దీపికా పదుకొణె మరియు రణ్‌వీర్ సింగ్ తమ అభిమానులకు ఈ దీపావళి సందర్భంగా మధురమైన కానుక అందించారు. తమ కూతురు దువా ముఖాన్ని ప్రపంచానికి తొలిసారిగా పరిచయం చేస్తూ ఈ జంట ఒక హృదయాన్ని హత్తుకునే ఫోటోను సోషల్ మీడియాలో పంచుకుంది. తల్లిదండ్రులుగా మారిన తర్వాత తమ బిడ్డను మీడియాకు లేదా ప్రజలకు చూపించడానికి సుముఖత చూపని ఈ జంట, పండుగ సందర్భంగా ఈ అనూహ్య నిర్ణయం తీసుకోవడం అభిమానులను ఆశ్చర్యపరిచింది మరియు సంతోషపరిచింది. దీపికా పదుకొణె మరియు రణ్‌వీర్ సింగ్ తమ సోషల్ మీడియా ఖాతాలలో పోస్ట్ చేసిన ఈ ఫోటోలో, దువా ఇద్దరి మధ్య ఉండి, చిరునవ్వుతో, బొద్దుగా చాలా క్యూట్‌గా కనిపించింది. సాంప్రదాయ దుస్తులలో మెరిసిపోతున్న ఈ ముగ్గురూ పండుగ వాతావరణాన్ని ప్రతిబింబించారు. ఫోటో కింద, "మా దీపావళి శుభాకాంక్షలు... దువా, ప్రేమ, ప్రకాశం" అని ఒక చిన్న సందేశాన్ని జోడించారు. ఈ పోస్ట్ క్షణాల్లో వైరల్ అయింది, లక్షలాది లైకులు మరియు వేల సంఖ్యలో అభినందనలు వెల్లువెత్తాయి.తల్లిదండ్రులుగా దీపికా, రణ్‌వీర్ తమ వ్యక్తిగత జీవితాన్ని చాలా ప్రైవేట్‌గా ఉంచుతారు. దువా పుట్టినప్పటి నుండి, ఆమె ఫోటోలు బయటికి రాకుండా జాగ్రత్త పడ్డారు. గతంలో, వారు బిడ్డ ప్రైవసీకి గౌరవం ఇవ్వాలని కోరారు. అయితే, పండుగ సందర్భంగా తామే స్వయంగా తమ కూతురిని అభిమానులకు పరిచయం చేయాలని నిర్ణయించుకోవడం పట్ల నెటిజన్లు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. బాలీవుడ్ ప్రముఖులు సైతం ఈ పోస్ట్‌పై కామెంట్ల రూపంలో తమ ప్రేమను మరియు ఆశీస్సులను అందించారు. మొత్తంగా, ఈ క్యూట్ కుటుంబ చిత్రం దీపికా-రణ్‌వీర్ అభిమానులకు ఈ దీపావళిని మరింత ప్రత్యేకం చేసింది. వారి కూతురు 'దువా' సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది, అందరూ ఈ బుల్లి స్టార్‌ను చూసి మురిసిపోతున్నారు. వ్యక్తిగత జీవితంలో సంతోషంగా ఉన్న ఈ జంట, వృత్తిపరంగా కూడా త్వరలో కొత్త ప్రాజెక్టులతో బిజీ కానున్నారు.

# మహిళల ప్రపంచ కప్ సెమీఫైనల్స్ వివరణ




న్యూజిలాండ్ ,అక్టోబర్ 24, 2025 : ఐసీసీ మహిళల ఒకరోజు ప్రపంచ కప్ రెండు వేల ఇరవై ఐదులో భారత జట్టు విజయం సాధించి సెమీఫైనల్ బెర్త్‌ను ఖాయం చేసుకుంది. వరుసగా మూడు ఓటములు ఎదురైన తర్వాత, న్యూజిలాండ్‌తో జరిగిన చివరి లీగ్ మ్యాచ్‌లో డక్‌వర్త్ లూయిస్ విధానం ద్వారా యాభై మూడు పరుగుల తేడాతో గెలుపొందడం భారత మహిళల జట్టుకు గొప్ప ఊరటనిచ్చింది. ఈ విజయంతోనే భారత్ టోర్నీలో చివరి నాలుగు జట్లలోకి ప్రవేశించింది. ప్రారంభ క్రీడాకారిణులు స్మృతి మంధాన, ప్రతికా రావల్ అద్భుతమైన శతకాలతో జట్టుకు విజయాన్ని అందించడంలో కీలక పాత్ర పోషించారు. వీరి అద్భుతమైన భాగస్వామ్యం భారీ పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించడానికి దోహదపడింది. ఇప్పుడు భారత జట్టు సెమీఫైనల్ మ్యాచ్‌ను అక్టోబర్ ఇరవై తొమ్మిదవ తేదీన గౌహతి మైదానంలో ఆడాల్సి ఉంది. పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచిన జట్టుతో (ఆస్ట్రేలియా లేదా దక్షిణాఫ్రికా) భారత్ తలపడనుంది. ఈ ముఖ్యమైన పోటీలో భారత జట్టు ఎలాంటి ప్రదర్శన చేస్తుందనేది దేశవ్యాప్తంగా క్రికెట్ అభిమానులలో ఆసక్తిని పెంచుతోంది.

# క్రీడా యోధుడు నీరజ్ చోప్రాకు అరుదైన గౌరవం



న్యూఢిల్లీ, అక్టోబర్ 24, 2025 : ఒలింపిక్ క్రీడలలో స్వర్ణ పతకాన్ని సాధించి దేశ కీర్తిని పెంచిన క్రీడాకారుడు నీరజ్ చోప్రాకు భారత ప్రభుత్వం అరుదైన గౌరవాన్ని కల్పించింది. జావెలిన్ విసిరే క్రీడలో అద్భుత ప్రతిభ కనబరిచిన ఈ క్రీడా యోధుడికి సైనిక విభాగంలో ప్రత్యేక హోదా లభించింది. ఈ అరుదైన అవకాశం ద్వారా, నీరజ్ చోప్రా ఇకపై కేవలం క్రీడాకారుడిగానే కాకుండా, దేశ రక్షణ శాఖలో ఒక గౌరవనీయమైన పదవిని అలంకరించనున్నారు. దేశం కోసం క్రీడారంగంలో ఆయన చేసిన సేవలను గుర్తించి, ఈ ప్రత్యేక సైనిక హోదాను ఇవ్వడం జరిగింది. యువతకు, క్రీడాకారులకు ఇది గొప్ప ప్రేరణగా నిలుస్తుందని, దేశం క్రీడాకారులను ఎంతగా గౌరవిస్తుందో చెప్పడానికి ఈ నిర్ణయం ఒక నిదర్శనమని క్రీడా పండితులు అభిప్రాయపడుతున్నారు.

# మూడో వన్డేలో దుమ్మురేపిన టీమిండియా

## రోహిత్ సూపర్ సెంచరీతో ఆసీస్‌పై ఘన విజయం..!



మూడు వన్డేల సిరీస్‌లో తొలి రెండు మ్యాచ్‌ల్లో ఓటమి పాలైన టీమిండియా, మూడో వన్డేలో చివరికి సత్తా చాటింది. సిరీస్‌ను కోల్పోయినా, అభిమానులకు మాత్రం ఈ విజయంతో గట్టిగా ఊపిరిపీల్చే అవకాశం లభించింది.ఆసీస్ నిర్దేశించిన 237 పరుగుల లక్ష్యాన్ని భారత బ్యాట్స్‌మన్‌లు చిత్తు చేశారు. కేవలం 38.3 ఓవర్లలో టార్గెట్‌ను చేజ్ చేస్తూ భారత్ ఘన విజయం సాధించింది.టీమిండియా తరఫున ఓపెనర్ రోహిత్ శర్మ సూపర్ షో చూపించాడు. 121 పరుగుల అద్భుత సెంచరీతో తన శైలిలోనే దుమ్ము రేపాడు. రోహిత్ ఇన్నింగ్స్‌లో 13 ఫోర్లు, 3 సిక్సులు ఉండగా, ప్రేక్షకులు ఫుల్ ఎంజాయ్ చేశారు. మరోవైపు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (24) మళ్లీ పెద్ద స్కోర్ చేయలేకపోయాడు. కానీ వన్‌డౌన్‌లో వచ్చిన విరాట్ కోహ్లీ (74) రోహిత్‌తో కలసి 168 పరుగుల విలువైన భాగస్వామ్యం అందించాడు. ఈ జోడీ ఆసీస్ బౌలర్లకు చుక్కలు చూపించింది.మొత్తానికి భారత్ కేవలం ఒక వికెట్ కోల్పోయి మ్యాచ్‌ను 38.3 ఓవర్లలో ఫినిష్ చేసింది.



ఆస్ట్రేలియా తరఫున హేజెల్‌వుడ్ ఒక్క వికెట్ మాత్రమే పడగొట్టగలిగాడు. సిరీస్ ఫలితం 2-1తో ఆసీస్ పక్షానికే వెళ్లినా, చివరి మ్యాచ్‌లో టీమిండియా ప్రదర్శన మాత్రం సిరీస్ మొత్తం స్ఫూర్తిని మార్చేసిందని చెప్పొచ్చు.అంతకుముందు మొదట బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా.. భారత బౌలర్లకు ఎదురొడ్డి నిలవలేకపోయింది. హర్షిత్ రాణా మళ్ళీ తన ప్రతిభను చాటుతూ 4 వికెట్లు పడగొట్టాడు. అతని అద్భుత బౌలింగ్‌కు ఆసీస్ బ్యాట్స్‌మెన్ దారితప్పారు. రెన్ షా (58 బంతుల్లో 56) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. మిచెల్ మార్ష్ (41), షార్ట్ (30) కొంత పోరాడినప్పటికీ, లోయర్ ఆర్డర్ మాత్రం పూర్తిగా కుప్పకూలిపోయింది. సిరాజ్, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, ప్రసిధ్, అక్షర్ పటేల్ తలా ఒక వికెట్ తీసి ఆసీస్‌ను 46.4 ఓవర్లలో 236 పరుగులకే ఆలౌట్ అయ్యారు.భారత్ ఈ మ్యాచ్‌ను సులభంగా గెలవడమే కాకుండా, టీమిండియా బౌలింగ్ యూనిట్ మరియు బ్యాటింగ్ డిపార్ట్‌మెంట్ రెండింటి నుంచి సమతౌల్య ప్రదర్శన ఇచ్చింది. ముఖ్యంగా యువ బౌలర్ హర్షిత్ రాణా ప్రదర్శన టీమిండియాకు భవిష్యత్తులో పెద్ద ఆస్తిగా నిలుస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com